# ప్రజాభూమి

ఇది ప్రజల వెలుగు

Prajabhoomi Telugu Daily

www.prajabhoomi.com




స్కేటింగ్ లో హిందూపురం విద్యార్థుల ప్రతిభ


కడప | సంపుటి:01 | సంచిక:55 | మంగళవారం | జనవరి 07, 2025 | ఎడిటర్:రామమోహన్ రెడ్డి అంకిరెడ్డిపల్లి | పేజీలు :8 | వెల:రూ 5/-

published from Kadapa,Vijayawada,Kakinada, Ananthapuramu, Eluru Circulated at AndhraPradesh & Telangana


# పరువు పోయిందట..

(రామమోహన్ రెడ్డి, సంపాదకులు)

KARMA

-పాడు పనులు చేసి నప్పుడు పరువు పోలేదా..
-అన్నదానం అంటూ ఆరు లక్షలు దోచేస్తే..
-ఆరు లక్షలు ఇవ్వలేదని అబద్ధపు కూతలు కూస్తావా..
-ఆడ పిల్లలకు అన్యాయం చేసిన అగుపించ లేదా..
-బ్యాంక్ లావాదేవీలు చూస్తే మీ బ్రతుకు బట్టబైలు కాదంటావా..
-ఐదు వేలు ఇమ్మని ఆ అధికారిని

బ్రతి మాలుకొన్నప్పుడు ఏమయింది..
-బ్రతికిఉన్నప్పుడు పత్తాలేనప్పుడు చచ్చాక ప్రేమ పుట్టుకోచ్చిందా..
-తప్పుడు పనులు చేసి తాగి చస్తే తప్పెవరిది ..
-ఓరీ నీ బ్రతుకులు చెడ..చట్టం నీ చుట్టం కాదుగా ..
-ఎవరో ఏదో చెబితే బౌన్సర్లను పెట్టుకుంటే..
-ఆ గడ్డపై అడిగితే నీ గబ్బు తెలుస్తుంది..
-కారుకూతలు కుసావ్ ...ఆ కనక దుర్గమ్మ చూస్తుంది లే ..
-నీ బ్రతుకొక నటన..నీ వెనుక ఉన్నది ఓ దుర్ఘటన..

-మీ దుర్మార్గం పండక తప్పదు..
-కర్మ ఎవరినీ వదలదు లే..

2



# చర్లపల్లి రైల్వే టెర్మినల్‌ను వర్చువల్‌గా ప్రారంభించిన ప్రధాని మోదీ

ప్రజాభూమిప్రతినిధి,హైదరాబాద్:-

చర్లపల్లి రైల్వే టెర్మినల్‌ను ఢిల్లీ నుంచి వర్చువల్‌గా ప్రారంభించారు ప్రధాని నరేంద్ర మోదీ. సాంకేతికత, అత్యాధునిక హంగులతో రూ.413 కోట్లతో చర్లపల్లి టెర్మినల్‌ను నిర్మించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాల్గొన్నారు. కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్ హాజరయ్యారు. గత ఏడాది డిసెంబర్ 28న ఈ టెర్మినల్ ప్రారంభించాల్సి ఉంది. అయితే మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ మరణంతో ఈ కార్యక్రమం వాయిదా పడింది.ఎన్డీఏ ప్రభుత్వంలో రైల్వే కనెక్టివిటీకి అత్యంత ప్రాధాన్యం ఇస్తున్నామని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ తెలిపారు. భారతదేశ రవాణా రంగంలో సాధించిన విజయాలను హైలైట్ చేస్తూ, దేశం ఇప్పుడు 1,000 కిలోమీటర్ల మెట్రో రైలు నెట్‌వర్క్‌ను అధిగమించిందని ప్రధాని మోదీ పేర్కొన్నారు. ఢిల్లీ-ఎన్‌సీఆర్‌లో ఇటీవల నమో భారత్ రైలు ప్రారంభోత్సవం , రాజధానిలో మెట్రో ప్రాజెక్టుల ప్రారంభోత్సవాన్ని కూడా ప్రధాన మంత్రి హైలైట్ చేశారు.

మిగతా 2లో

# మూడు నెలల్లో టీసీఎస్ ఇన్నోవేషన్ హబ్




2

-పెదఅయినం గ్రామంలో రతన్ టాటా విగ్రహం ఆవిష్కరణ
-రతన్ చేసిన సేవలను స్మరించుకున్న మంత్రి
-విద్యార్ధులు డ్రగ్స్ కు దూరంగా ఉండాలని పిలుపు

# కేవీ రావు నాపై తప్పుడు ఆరోపణలు చేశారు: విజయసాయిరెడ్డి



# రాష్ట్రానికి ముఖ్యమంత్రినైనా కుప్పానికి ఎమ్మెల్యేనే



స్వర్ణ కుప్పం విజన్-2029 డాక్యుమెంట్ ఆవిష్కరించిన ముఖ్యమంత్రి చంద్రబాబు




-గత ఐదేళ్ల విధ్వంస పాలనతో కుప్పం అభివృద్ధి నిలిచిపోయింది..
-ఇక అన్ స్టాపబుల్ గా నియోజకవర్గ అభివృద్ధి
-మోడల్ నియోజకవర్గంగా, టూరిజం హబ్ గా మార్చేందుకు నిర్దిష్ట ప్రణాళిక
-పీపీపీ విధానంతో కుప్పం దశాదిశ మారుస్తా
-యువతకు ఉద్యోగ, ఉపాధి లక్ష్యంగానే అడుగులు

2

# ఏపీ, తెలంగాణ ఓటర్ల తుది జాబితా విడుదల

ప్రజాభూమిప్రతినిధి,అమరావతి:-

తెలుగు రాష్ట్రాల్లో ఓటర్ల జాబితాను ఎన్నికల సంఘం ప్రకటించింది. ఆంధ్రప్రదేశ్‌లో 2025 జనవరి 1 నాటికి తుది ఓటర్ల జాబితాను ప్రకటించింది. ఏపీలో మొత్తం ఓటర్ల సంఖ్య 4 కోట్ల 14 లక్షల 40వేల 447 గా ఉన్నట్లు ఎన్నికల సంఘం వెల్లడించింది. మహిళా ఓటర్లు – 2,10,81,814,పురుష ఓటర్లు – 2,02,88,543,సర్వీసు ఓటర్లు – 66,690,థర్డ్ జెండర్లు – 3400,

మిగతా 2లో



# జనం మెచ్చిన కలెక్టర్ జనం కోసమే తన జీవితం

(మత్తే బాబి ,ప్రజాభూమి స్పెషల్ కరెస్పాండెంట్, ఏలూరు)

నిజమైన ప్రజా సేవకురాలు వెట్రి సెల్వి

-రాజకీయ పార్టీలతో రగడ లేకుండా..
-అధికారుల్లో అలమరికలు తలెత్తకుండా..
-ప్రభుత్వ ఆశయాలపై అకుంఠిత దీక్షతో అడుగులు వేస్తూ..
-అభివృద్దే లక్ష్యంగా ముందుగు సాగుతూ
-జిల్లా సర్వతోముఖాభివృద్ధికి చక్కటి చర్యలు తీసుకుంటూ..

శభాష్ అనిపించుకుంటున్న సెల్వీ

-పేదప్రజల పట్ల ప్రేమాభిమానాలు కలిగి.



-ప్రజాసేవ పరమావధిగా...



-ప్రజాసమస్యలపై ప్రతిస్పందిస్తూ...



-వరదల్లో సైతం వీర వనితలాగా..

2





ప్రజాభూమి

## ఏపీ, తెలంగాణ ఓటర్ల తుది జాబితా విడుదల

మొదటిపేజీ తరువాయి

18-19 ఏళ్ల మధ్య ఉన్న ఓటర్లు- 5,14,646,రాష్ట్రంలో పోలింగ్ కేంద్రాలు- 46,397.

తెలంగాణ ఎన్నికల సంఘం సవరించిన ఓటర్ల జాబితాను విడుదల చేసింది. ఈ మేరకు సీఈవో సుదర్శన్ రెడ్డి తుది ఓటరు జాబితాను ప్రకటించారు. ఈ జాబితా ప్రకారం తెలంగాణలో మొత్తం 3,35,27,925 మంది ఓటర్లు ఉండగా... ఇందులో పురుషులు 1,66,41,489, మహిళలు 1,68,67,735, థర్డ్ జెండర్ 2,829 మంది ఉన్నారు.వీరిలో 18-19 ఏళ్లలోపు ఓటర్లు 5,45,026 మంది, 85 ఏళ్లు పైబడిన సీనియర్ ఓటర్లు 2,22,091 మంది, ఎన్నారై ఓటర్లు 3,591 మంది ఉన్నారు. 5,26,993 మంది వికలాంగ ఓటర్లు ఉ న్నారు. రంగారెడ్డి జిల్లా శేరిలింగంపల్లిలో అత్యధికంగా 7,65,982 మంది ఓటర్లు ఉండగా, అత్యల్పంగా భద్రాచలంలో 1,54,134 మంది ఓటర్లు ఉన్నారు.

# జనం మెచ్చిన కలెక్టర్ జనం కోసమే తన జీవితం



(మత్తే బాబి ,ప్రజాభూమి స్పెషల్ కరెస్పాన్డెంట్, ఏలూరు)

ఐఏఎస్ అంటే ఏసీ హాలుకు పరిమితమై ఎక్కడి సమస్యలు అక్కడే ఉంటాయని ప్రజల్లో ఉన్న ఓ చిన్న పాటి అనుమానం కూడా లేకుండా ఐఏఎస్ అంటే ప్రజాసేవే పరమావధిగా ముందుకు పోవడమేనని ప్రణాళిక బద్దంగా ప్రజా సమస్యలపై చక్కటి పరిస్కారం చూపుతూ ప్రజల్లో శభాష్ అనిపించుకుంటూ చక్కటి పాలన అందిస్తున్న యువ ఆశాకిరణం.ఆకస్మిక వరదల్లో అయ్యో ఎలా అనుకోకుండా అడుగు తీసి అడుగు వేయలేని ఆ రహదారులలో వర్షాన్ని సైతం లెక్క చేయకుండా ఆపన్న హస్తం కోసం ఎదురు చూసే ఆయా ప్రాంత ప్రజల వద్దకు వెళ్లి ఆందోళన వద్దని ప్రభుత్వం అక్కున చేర్చుకుంటుందని అక్కడి వారి బ్రతుకుల్లో ఆశలు నింపి,వ్యాపారం కోసం విచ్చల విడిగా దోచేస్తున్న పిడిఎస్ పై కన్నెర్ర చేస్తూ కలెక్టర్ అంటే ఇలా అని జనం మెచ్చిన ఏలూరు యువ కలెక్టర్ వెట్రి సెల్వీ పై ప్రజాభూమి అందిస్తున్న నూతన సంవత్స రంలో ప్రత్యేక కథనం ..

జూన్ 26 2020 బుధవారం నాడు ఏలూరు జిల్లా కలెక్టర్ గా పదవి బాధ్యతలు చేపట్టిన నాటి నుండి జిల్లా సమస్యలపై అలుపెరగని పోరాటం చేస్తున్న మన యువ కలెక్టర్ వీరవనిత మన నిజమైన ప్రజా సేవకురాలు ఏలూరు జిల్లా కలెక్టర్ ఐఏఎస్ కె వెట్రి సెల్వి.ఏలూరు జిల్లాలో పాలనలో తనదైన మార్క్ గత ఏడాది సెప్టెంబర్ నెలలో వచ్చిన వరదలను సమర్థ వంతంగా ఎదుర్కొని ఏలూరు జిల్లా ప్రజలకు ఎటువంటి ప్రాణ,ఆస్తి నష్టం కలగకుండా ప్రజలను,అధికార యంత్రంగాన్ని అప్రమత్తం చేసిన అడ్మినిస్ట్రేటర్, మాదకద్రవ్యాలను నిర్మూలించాలన్నా,కోడి వ్యర్థాల అక్రమ రవాణాకు అడ్డుకట్ట వేయాలన్నా, పేదవారికి చెందాల్సిన అక్రమ రేషన్ బియ్యం అరికట్టాలన్నా, మీకోసం అర్జీల సమస్యల పరిష్కారమైనా, క్రీడా కారుల్ని ప్రోత్సహించాలన్నా, డయేరియా వంటి విష జ్వరాల కేసులను ప్రబలకుండా నివారించాలన్నా,పెన్షన్ల పంపిణీ అయినా, ప్రజా జీవితంకై అంకితమై పనిచేస్తున్న ఏకైక లేడీ బాస్ ఇంకెవరు ప్రజల మెచ్చిన ఏలూరు జిల్లా కలెక్టర్ వెట్రి సెల్వి ఏలూరు జిల్లా కలెక్టర్ గా బాధ్యతలు స్వీకరించిన తర్వాత ప్రజా సంక్షేమం జిల్లా అభివృద్ధికై కె వెట్రి సెల్వి చేసిన కృషి అనిర్వచనీయం.



- గోదావరి జిల్లాల ప్రజల కలల ప్రాజెక్టు పోలవరం నిర్మాణ పనులు ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ వివరాలపై ఎప్పటికప్పుడు సమీక్ష నిర్వహిస్తూ, ప్రతినెల 2.68 వేల మంది లబ్ధిదారులకు ఒకటవ తారీఖున ఆరు గంటల నుండి పెన్షన్ పంపిణీ చేస్తూ, మత్స్య సాగు రైతులకు నిపుణులతో కలిసి అవగాహన కల్పిస్తూ, పాలనలో తనదైన మార్క్ చూపిస్తున్నారు
- 78వ స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా మాజీ సైనికులు మంత్రి కొలుసు పార్థసారధితో కలిసి సత్కారం చేయడమే కాకుండా,ఆకస్మికంగా అంగన్వాడి కేంద్రంలో చిన్నారులతో కలిసి సహపంక్తి భోజనాలు చేస్తూ ఎందరికో ఆదర్శంగా నిలుస్తున్నారు
- ప్రభుత్వ పాఠశాలలో సైతం ఎప్పటికప్పుడు తనిఖీలు చేస్తూ, రికార్డులు పరిశీలిస్తూ అక్కడ ఉన్న విద్యార్థినీ విద్యార్థులతో కలిసి భోజనం ఆరగించడమే కాక వారినే సదుపాయాల వివరాలు స్వయంగా తెలుసుకుంటున్నారు
- పిల్లలు లేని వారికి పిల్లల్ని దత్తతగా అందజేస్తూ వారికి ఆనందాన్ని పంచుతున్నారు,
- ఇల్లు లేని నిరుపేదలకు ప్రధానమంత్రి ఆవాస యోజన పథకం 2.0 లో భాగంగా పూర్తయిన ఇండ్ల తాళాలను లబ్ధిదారులకు అందజేస్తూ జిల్లాలో విమర్శకుల ప్రశంసలు సైతం అందుకుంటున్నారు
- ఇటువంటి ప్రజల మెచ్చిన జిల్లా కలెక్టర్ కె వెట్రి సెల్వి ఈ నూతన సంవత్సరంలో ఏలూరు జిల్లా అభివృద్ధిని, ఖ్యాతిని,” సంక్షేమాన్ని రెట్టింపు చేయాలని ప్రజా భూమి పత్రిక కూడా ఆకాంక్షిస్తుంది.

# పరువ్వు పోయిందట..

(రామమోహన్ రెడ్డి, సంపాదకులు)

పరువు గురించి పనికిమాలిన వారు కూడా మాట్లాడితే ఫక్కున నవ్వుతోంది ప్రజానీకం. పాపపు పనులు చేసి ఎందరి జీవితాల్లోనూ పొర పెచ్చులు తెచ్చి పబ్బం గడుపుకుని చివరికి పాడు చావు చచ్చిన పరువు పోయిందని పరువు అంటే కూడా తెలియని పోరంబోకు కూడా మాట్లాడుతుంటే పరువుకే పరువు పోయేలా ఉందని చెప్పాలి. సమాజంలో తనకు ఉన్న ఒక కళను చూపించి అందరి కళ్ళల్లో కారం కొట్టి ఎన్నో కొట్లాటలు పెట్టి మరెన్నో కుటుంబాలను చిన్నాభిన్నం చేస్తే చివరికి కనకదుర్గమ్మ కరుణించక పొగా కన్నెర్ర చేస్తే కంఠం లో ప్రాణం పోతుంటే కాసుల కోసం కక్కుర్తి పడి నేడు పరువు పోయినది ప్రాకులాడుతున్నట్లు పుకార్లు షికార్లు చేయిస్తే నీ పరువు ఇంకా దిగజారి పోతుందేమో కానీ ప్రజల్లో నీవు చేసిన చేస్తున్న నీకు సహకరిస్తున్న పాడు మనుషులకు కూడా పెద్ద శిక్ష పడక పోతుందా అని ఆ ప్రజలే ఆలోచన చేస్తున్నారు. అతనొక సంఘస్కర్త అని సందు గొందుల్లో చేసిన చెండాలం పనులు ఛీత్కారాలు పుట్టిస్తుంటే పుట్టిన బిడ్డపై కూడా పుకార్లు పుట్టిస్తానని పూటకో పాడు పనులుచేస్తుంటే పై వాడు కూడా ఈ పాపపు పనులు చూసి పెద్ద శిక్ష వేసినా బుద్ధి రాని వీరికి పరువు పోతుందట ..ఆ పరువు పోకుండా చూడాలని ప్రాకులడుతూ ఉంటే ప్రజా జీవితంలో ఇంతకంటే నీచం ఏముంటదని ఎర్రి సమాజం ఎదురు చూస్తూ ఉంది. వావి వరుసలు లేకుండా తిరిగి ఎందరినో అమ్మా అంటూ అందిన కాడికి దోచుకుని తింటే ఆ కుటుంబాలు అల్లాడి పోతున్నాయి.ఇవన్నీ మరిచి అతగాడి ఆశయాలును కొనసాగించడానికి బయలు దేరిన బడుద్దాయి బడా బాబులు పేరు చెప్పి బోలెడు రూపాయిలు ఆశించి భంగపాటు కు గురైతే ఏమయిందిరా అయ్యా మీ పరువు. సత్యాన్ని మరిచి అసత్యపు మాటలు మాట్లాడుతుంటే ఆ అధికారే చెప్పిన వినక పోగా అక్కడ ఉండి ఇక్కడ ఏదో చేయాలని చూస్తే అన్యాయం అన్నది ఎక్కడున్నా అడ్రెస్ వెతుక్కుని మరీ వచ్చి సరైన అపరాధం వేయక పోదా అని ఆలోచన చేస్తుంది అక్కడి ఇక్కడి సమాజం. లేని ఆరోపణలు సృష్టించి అవమానకర పనులు చేయడానికి అమాయకులను రెచ్చగొట్టి అల్లరి పాలు చేయాలని చూసి కూడా అంతుచిక్కదు లే అని అమాయకంగా ఆటలు ఆడితే ఆలస్యంగా నైన తగిన అపరాధం చెల్లించక తప్పదు రా తప్పుడు నాయనా...నీ తడబాటు చూసి ఎవరో తంతారని చెబితే ఎక్కడ తంతారోనని నీవు బడిన తడబాటు తెలియదని అనుకున్నవా.

ఓ వైపు అర్ధ రూపాయి లేదని తెలుసు అడుక్కొని అబద్దాలు చెప్పి అమాయకుల దగ్గర అప్పనంగా దోచుకుని అడ్రస్ లేని అతి పెద్ద పార్టీ పేరు చెప్పి అందరిని మాయ జేసీ ఆఖరికి చితికి చేరబోయే సమయంలో ఆరు లక్షలు ఇవ్వమని అడిగితే ఆరు లక్షలు తెచ్చేలోపే ఆ అమ్మవారు అనుగ్రహించక పోతే అది దృష్టిలో పెట్టుకుని అడ్డంగా వాగడం అధర్మమని తెలిసినా ఇంకా అన్యాయం కు దిగుతుంటే ఆలస్యం గా నైనా అన్నీ బైటికి వచ్చిన రోజు అప్పుడేమీ సమాధానం చెప్పాలో తెలియక పరువు ప్రతిష్ట అని పోసుపోని మాటలు మాట్లాడుతుంటే చివరికి పట్టించుకునే వారు లేక పడే పాట్లు ఆలోచిస్తే ఆవేదన కలుగుతోంది. అబద్దానికి అన్యాయానికి తాత్కాలిక ప్రయోజనం ఉంటుందేమో కానీ అది ఆశాస్వితం అన్నది కూడా ఆలోచన చేయాలి ఓ పరువు గల మనిషి. మనిషి ముగబోయిన మొబైల్ మాట్లాడుతూ మనిషి లేక పోయినా మని ట్రాన్స్ఫర్ అవుతుంటే ఇది చట్టం దృష్టిలో నేరం కాదా ఇంత కంటే పరువు తక్కువ పని ఇంకొకటి ఉంటుందా అని ఆలోచిస్తే అన్ని సమస్యలకు చక్కటి పరిష్కారం దొరుకుతుందని కొందరు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. నర నరాన నిషాతో నింపుకుని నాయకుడు కావాలని నాటకమాడుతూ నడి వీధుల్లో నిస్సిగ్గుగా తిరుగుతూ చివరికి ఆ నిషా తోనే నిద్రాణం లోకి పోతే అది కూడా చెల్లి అనే చెలికి తెలిస్తే ఇన్నాళ్ల తరువాత తప్పుడు మాటలు మాట్లాడిన ఈ తప్పుల వెనుక అనేక మంది తప్పుడు ప్రోత్సాహించే వారున్నారని అనుకుంట తడబాటు తప్పదు తమ్ముడు నీకు..ఇక తాటాకు చప్పుడులతో బ్రతుకుదామని అనుకుంటే తాత్కాలిక ఆనందమే తప్ప తప్పులకు తప్పక శిక్ష పడుతుంది తమ్ముడు.. కర్మ ఎవరిని వదలదు...చూడాలి ఎవరి కర్మ ఎటు తగలడుతుందో...

# రాష్ట్రానికి ముఖ్యమంత్రినైనా కుప్పానికి ఎమ్మెల్యేనే

ప్రజాభూమిప్రతినిధి,కుప్పం

రాష్ట్రానికి ముఖ్యమంత్రిని అయినా కుప్పానికి ఎమ్మెల్యేనే అని, 8 సార్లు ఎమ్మెల్యేగా గెలిపించి ఆదరించిన కుప్పం ప్రజల రుణం ఎప్పటికీ తీర్చుకోలేనని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. గత పాలకులు కక్షపూరితంగా కుప్పం అభివృద్ధిని అడ్డుకున్నారని, టీడీపీ కార్యకర్తలను ఇబ్బందులపాలు చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇకపై కుప్పం అభివృద్ధి అన్ స్టాపబుల్ అని, అన్ని రంగాల్లో నియోజకవర్గాన్ని ముందుకు తీసుకువెళ్లేందుకే స్వర్ణ కుప్పం విజన్ 2029 నిర్ధేశించుకున్నామని ముఖ్యమంత్రి చెప్పారు. కుప్పంలోని ద్రవిడ యూనివర్సిటీలో స్వర్ణ కుప్పం విజన్ 2029 డాక్యుమెంట్ ను ముఖ్యమంత్రి చంద్రబాబు సోమవారం ఆవిష్కరించారు. ఐదేళ్లలో కుప్పం నియోజకవర్గ అభివృద్ధికి సంబంధించి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా ముఖ్యమంత్రి వివరించారు. కుప్పంలో అభివృద్ధి పరుగులు2024 ఎన్నికల తర్వాత నేను 2వ సారి కుప్పం వచ్చాను. కుప్పం ఏరియా డెవలప్ మెంట్ అథారిటీ ఏర్పాటు చేసి దానికి స్పెషల్ ఆఫీసర్ గా యువ ఐఏఎస్ కు బాధ్యతలు అప్పగించా. కుప్పంలో దాదాపు 65 వేల కుటుంబాల వరకూ ఉన్నాయి. ప్రతి కుటుంబాన్ని ఒక యూనిట్ గా తీసుకున్నాము. ఇంటికో పారిశ్రామికవేత్తను తయారుచేస్తాం. కుప్పం నియోజకవర్గంలో పేదరికం లేకుండా ఉండేందుకు ప్రతి కుటుంబాన్ని ఆర్థికంగా పైకి తీసుకొస్తాం. పెద్ద ఎత్తున పరిశ్రమలు స్థాపించి 15 వేల ఉద్యోగాల కల్పన,100 శాతం సోలరైజేషన్, రహదారుల నిర్మాణం, జనాభా పెరుగుదలకు ప్రోత్సాహకాలు, నైపుణ్య శిక్షణా కేంద్రాల ఏర్పాటు, కార్గో ఎయిర్ పోర్టు పూర్తిచేయడం, వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చడం, 100 శాతం మరుగుదొడ్ల నిర్మాణం, అర్హులకు పెన్షన్లు, దీపం పథకం ద్వారా గ్యాస్ సిలిండర్లు పంపిణీ, సూపర్ స్పెషాలిటీ ఏరియా ఆస్పత్రి నిర్మాణం, జలజీవన్ మిషన్ ద్వారా ప్రతి ఇంటికీ సురక్షిత నీరు, ఎలక్ట్రికల్ సైకిళ్లు పంపిణీ, డ్వాక్రా మహిళలకు ప్రోత్సాహకాలు అందించి కుప్పం నియోజకవర్గాన్ని మోడ్రన్, టూరిజం హబ్ గా తయారు చేయడం వంటి నిర్దిష్ట ప్రణాళికతో స్వర్ణ కుప్పం విజన్ – 2029 రూపొందించామని అన్నారు. ప్రజలు పెట్టుకున్న నమ్మకాన్ని నిలబెట్టుకుంటాంగత ఐదేళ్లలో రాష్ట్రంలో విధ్వంస పాలన జరిగింది. వ్యవస్థలను భ్రష్టుపట్టించారు. ఆర్థిక వ్యవస్థను చిన్నాభిన్నం చేశారు. ఎవరినీ స్వేచ్ఛగా మాట్లాడనివ్వలేదు. ప్రజలను అణిచివేశారు. వారికి మంచి చేయాలనే ఆలోచన లేదు . రాష్ట్రం మళ్లీ అభివృద్ధి బాట పట్టాలంటే వైసీపీని ఓడించాలని నేనూ, నరేంద్రమోదీ, పవన్ కల్యాణ్ ఇచ్చిన పిలుపుకు మీరు స్పందించి బ్రహ్మరథం పట్టారు. నేను సుధీర్ఘకాలం ముఖ్యమంత్రిగా పనిచేశాను. పదేళ్లు ప్రతిపక్షనేతగా పనిచేశాను. రాజకీయాలంటే ఆషామాషీగా తీసుకోకుండా పబ్లిక్ పాలసీ తీసుకొస్తే చరిత్ర తిరగరాయొచ్చని భావించాను. అదే అమలు చేసి అద్భుత ఫలితాలు సాధించాను. ఒక సమర్థ నాయకుడు ఉంటే ఏదైనా సాధ్యమని నిరూపించిన పార్టీ తెలుగుదేశమే. ద్రవిడ యూనివర్సిటీ ఏర్పాటు చేసిన ఘనత ఎన్టీఆర్ దే. దురదృష్టవశాత్తు దేవాలయం లాంటి యూనివర్సిటీలను కూడా రాజకీయ పునరావాస కేంద్రాలుగా వైసీపీ వాడుకుంది. వర్సిటీ అభివృద్ధికి ప్రభుత్వ పరంగా అన్ని చర్యలు తీసుకుంటాము. ఉద్యోగ, ఉపాధి కల్పనే లక్ష్యంనేను నాడు విజన్-2020 అని నినాదం ఇస్తే కొంతమంది హేళన చేశారు. 1995లో నేను సీఎంగా ఉన్నప్పుడు సైబరాబాద్ ప్రాంతమంతా రాళ్లు, రప్పలు. అక్కడ ఐటీని అభివృద్ధి చేసేందుకు హై టెక్ సిటీ నిర్మించాను. ప్రపంచంలోనే ఐటీ సిటీగా హైదరాబాద్ తయారవుతుందని ఆనాడే చెప్పాను. నాడు టీడీపీ హయాంలో వేసిన పునాది కారణంగా తలసరి ఆదాయంలో నేడు దేశంలోనే తెలంగాణ అగ్రస్థానంలో నిలిచింది. కష్టపడి పనిచేస్తే సాధించలేనిదేమీ లేదు. మనమంతా సమిష్టిగా పనిచేస్తే అద్భుతాలు సృష్టించవచ్చు. మహాత్ముడు స్వాతంత్ర్యం సాధించారు. పేద కుటుంబంలో పుట్టిన అంబేద్కర్ రాజ్యాంగం రాశారు. మన తెలుగుబిడ్డ పీవీ. నరసింహారావు ప్రధానిగా దేశంలో ఆర్థిక సంస్కరణలకు శ్రీకారం చుట్టారు. మహనీయులను ఆదర్శంగా తీసుకుని ముందుకెళ్తాము. రాష్ట్రంలో నీటి భద్రతకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నాము. జూన్ లోగా హంద్రినీవా జలాలను పాలారు వాగుకు తీసుకొస్తా. ఈ వాగుపై చెక్ డ్యామ్ కూడా నిర్మిస్తా. నీటి భద్రత, కరవు నివారణ కోసం గోదావరి నీళ్లను బనకచర్లకు తీసుకెళ్లేందుకు ప్రణాళిక రూపొందించాం. టెక్నాలజీ సాయంతో వ్యవసాయం లాభసాటిగా మార్చడంతో పాటు ఖర్చు తగ్గించే విధానాలపై దృష్టి పెట్టాను. స్వచ్ఛాంధ్రప్రదేశ్ నినాదాన్ని ప్రజల్లోకి ఉధృతంగా తీసుకెళ్తున్నాము. భవిష్యత్ లో డీప్ టెక్నాలజీ దే హవా. వాట్సాప్ గవర్నెన్స్ తీసుకొచ్చి 150 సేవలు అందించబోతున్నాము. దక్షిణ భారతదేశంలో సంవత్సరాల తరబడి జనాభా పెరుగుదల రేటు క్షీణించడం ఆందోళన కలిగిస్తోంది. ఏపీ జనాభా గ్రోత్ రేట్ 1.5 % .దక్షణ కొరియా .5% గా ఉంది. దీనిపై ప్రతి ఒక్కరూ ఆలోచన చేయాలి' అని సీఎం చంద్రబాబు అన్నారు. పవర్ పాయింట్ ప్రజెంటేషన్ అనంతరం ద్రవిడ యూనివర్సిటీ విద్యార్థులు అడిగిన పలు ప్రశ్నలకు ముఖ్యమంత్రి చంద్రబాబు సమాధానమిచ్చి కుప్పం అభివృద్ధికి తీసుకుంటున్న ప్రణాళికలను వివరించారు.



## చర్లపల్లి రైల్వే టెర్మినల్‌ను వర్చువల్‌గా ప్రారంభించిన ప్రధాని మోదీ

మొదటిపేజీ తరువాయి

ఈ సందర్భంగా మాట్లాడిన ప్రధాని మోదీ.. దేశ వ్యాప్తంగా అన్ని ప్రాంతాలకు కనెక్టివిటీ పెంచేందుకు కృషి చేస్తున్నామన్నారు. చర్లపల్లి టెర్మినల్ ద్వారా సికింద్రాబాద్, కాచిగూడ స్టేషన్లపై ఒత్తిడి తగ్గుతుందని చెప్పారు. దేశ వ్యాప్తంగా హైస్పీడ్ రైళ్ల కోసం డిమాండ్ పెరిగిందన్నారు మోదీ. రైల్వే రంగంలో మౌలిక సదుపాయలకు ప్రాధాన్యం ఇస్తున్నామని చెప్పారు. ఆధునీకరణతో పాలు ప్రయాణికులకు సౌకర్యాలను మెరుగుపరుస్తున్నామని చెప్పుకొచ్చారు ప్రధాని మోదీ.ఈ సందర్భంగా మాట్లాడిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి.. తెలంగణకు డ్రైపోర్టు ఇవ్వాలని కోరారు. ఆర్ఆర్ఆర్ నిర్మాణానికి సహకరించాలని విజ్ఞప్తి చేశారు. మెట్రో రైలు విస్తరణకు తోడ్పాటు అందించాలన్నారు. కేంద్ర ప్రభుత్వం తమకు సహకరిస్తే తెలంగాణ ట్రిలియన్ ఎకానమీ సాధిస్తుందని ఈ సందర్భంగా రేవంత్ రెడ్డి ప్రధాని మోదీని కోరారు.కొత్త జమ్మూ రైల్వే డివిజన్‌తో పాటు తెలంగాణలో చర్లపల్లి కొత్త టెర్మినల్ స్టేషన్‌ను ఏర్పాటు చేయడం ప్రధాని మోదీ ప్రారంభించిన ప్రాజెక్టులలో ముఖ్యమైనవి. అదనంగా, ఈస్ట్ కోస్ట్ రైల్వే రాయగడ రైల్వే డివిజన్ భవనానికి ఆయన శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమాలు దేశంలోని ఉత్తరం, తూర్పు, దక్షిణ ప్రాంతాలలో మౌలిక సదుపాయాలను బలోపేతం చేయడం ద్వారా ఆధునిక కనెక్టివిటీలో ఒక పెద్ద పురోగతిని సూచిస్తాయి.

# మూడు నెలల్లో టీసీఎస్ ఇన్నోవేషన్ హబ్

ప్రజాభూమిప్రతినిధి,భీమవరం

మూడు నెలల్లో టీసీఎస్ ఇన్నోవేషన్ హబ్‌ను ఏపీలో తీసుకురాబోతున్నామని మంత్రి నారా లోకేష్ ప్రకటించారు. పదివేల మందికి ఉపాధి కల్పించబోతున్నామని చెప్పారు. ప్రపంచానికి టాటా బ్రాండ్‌ను పరిచయం చేసిన వ్యక్తి రతన్ టాటా అన్నారు. విలువలతో కూడిన పారిశ్రామిక వేత్త రతన్ టాటా అని తెలిపారు. భీమవరం పర్యటనకు వచ్చిన ఆయన పెదఅయినంలో రతన్‌టాటా కాంస్య విగ్రహం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, దేశీయ ఉత్పత్తులు, బ్రాండ్ దెబ్బతినకుండా జాగ్రత్తలు తీసుకున్న వ్యక్తి రతన్ టాటా అని ప్రశంసించారు. హైదరాబాద్‌లో బసవతారకం క్యాన్సర్ హాస్పిటల్‌కు రూ.25 కోట్లు, హుద్‌హుద్ తుపాను సమయంలో మూడు కోట్లు విరాళం ఇచ్చిన వ్యక్తి రతన్ టాటా అని గుర్తుచేశారు.ఉండి ఎమ్మెల్యే రఘురామ కృష్ణంరాజు ఫైర్ బ్యాండ్ అని మంత్రి నారా లోకేష్ ప్రశంసల వర్షం కురిపించారు. ఎమ్మెల్యేగా గెలిచిన తర్వాత ఉండి నియోజకవర్గ అభివృద్ధి సంస్థను ఏర్పాటు చేశారని గుర్తుచేశారు. విద్యార్థులను చూస్తుంటే తన కాలేజ్ రోజులు గుర్తుకు వస్తున్నాయని చెప్పారు. తాను కష్టకాలంలో ఉన్నప్పుడు తనకు తోడుగా ఉన్నది తన మిత్రులు, బంధువులు అనే చెప్పారు. టీడీపీకి ఉండి నియోజకవర్గం కంచుకోట అన్నారు. ఆర్ఆర్ఆర్ అంటే రియల్, రెస్పాన్సిబుల్ అండ్ రెబల్ అని కొనియాడారు. ఏ పోలీసులయితే ఆయనను కొట్టారో వారికి సొంత నిధులతో వాహనాలు కొనిచ్చారని చెప్పారు.ఏపీ చాలా ఆర్థిక ఇబ్బందుల్లో ఉందని, ప్రతీనెల రూ. 4 వేల కోట్లతో ప్రభుత్వం నడుస్తుందని చెప్పారు. ఈ సంక్షోభాన్ని విద్యార్థులు ఒక అవకాశంగా మలుచుకోవాలని చెప్పారు. విద్యాశాఖ చాలా కష్టమైన శాఖ అని తెలిపారు. కష్టమైన శాఖలను ఎంచుకోవడం తనకు ఇష్టమన్నారు. కష్టకాలంలో మనతో నిలబడిన వారితో కలిసి వెళ్లాలని చెప్పారు. కేజీ నుంచి పీజీ వరకు పాఠ్యాంశాలను మార్చాలని భావిస్తున్నామని అన్నారు. పాఠ్య పుస్తకాల్లో రాజకీయ నాయకుల ఫొటోలు లేవు అని చెప్పారు. పార్టీల రంగులు లేవు, తమకు ఆ పిచ్చి లేదని అన్నారు. డ్రగ్స్ వద్దు క్యాంపెయిన్ రూపొందించామని తెలిపారు. విద్యార్థులు అటువంటి వాటికి దూరంగా ఉండాలని సూచించారు. డ్రగ్స్ వద్దు బ్రో అంటూ మంత్రి లోకేష్ పిలుపునిచ్చారు.




## కేవీ రావు నాపై తప్పుడు ఆరోపణలు చేశారు: విజయసాయిరెడ్డి

ప్రజాభూమిప్రతినిధి,హైదరాబాద్:-

కాకినాడ సెజ్, సీ పోర్ట్ షేర్ల బదలాయింపులపై వైసీపీ ఎంపీ విజయసాయిరెడ్డి ఈడీ విచారణ ముగిసింది. హైదరాబాద్ బషీర్‌బాగ్‌లోని ఈడీ కార్యాలయంలో అధికారులు విజయసాయిరెడ్డిని విచారించారు. విజయసాయిరెడ్డి వాంగ్మూలాన్ని రికార్డు చేశారు. ఈ సందర్భంగా మాట్లాడిన విజయసాయిరెడ్డి.. ఈడీ అధికారులు మొత్తం 25 ప్రశ్నలు అడిగారని చెప్పారు. కేవీ రావు ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఈడీ దర్యాప్తు చేసిందన్నారు.కేవీ రావు ఎవరో నాకు తెలియదని చెప్పాను. అతనికి నాకు ఎలాంటి సంబంధం లేదు. కాకినాడ సీ పోర్ట్ విషయంలో కేవీ రావుకు ఎక్కడా నేను ఫోన్ చేయలేదు. కేవీ రావును తిరుమలకు రమ్మని చెప్పమని చెప్పండి అని చెప్పాను. నేను తప్పు చేస్తే ఏ శిక్షకైనా సిద్ధం. మే నెల 2020లో నేను ఫోన్ చేశానని కేవీ రావు చెబుతున్నాడు. కాల్ డేటా తీసి నేను కాల్ చేశానో లేదో చూసుకోవచ్చు. నేను ఎక్కడ కూడా కేవీ రావుకు ఫోన్ చేయలేదు. కేవీ రావును ఈడీ విచారణకు పిలవండి అని కోరాను. రంగనాథ్ కంపెనీని ప్రభుత్వానికి ఎవరు పరిచయం చేశారని ఈడీ అధికారులు ప్రశ్నించారు. నాకు సంబంధం లేదని చెప్పాను. నేను ఒక సాధారణమైన ఎంపీని మాత్రమే. శ్రీధర్ అండ్ సంతాన్ కంపెనీ ఎవరు అపాయింట్ చేశారో నాకు తెలియదని చెప్పాను. శరత్ చంద్రారెడ్డితో ఉన్న సంబంధాలు కూడా అడిగారు. కుటుంబ రిలేషన్ అని చెప్పాను. కాకినాడ సీ పోర్ట్ విషయంలో నాకు లుకౌట్ నోటీసులు ఇచ్చారు. లుకౌట్ నోటీసులపై నేను ఢిల్లీ హైకోర్టుకు వెళ్లాను. కేవీ రావు ఇచ్చిన ఫిర్యాదు తప్పుడు కేసయితే నేను సివిల్ అండ్ క్రిమినల్ సూట్ వేస్తానని ఈడీకి చెప్పాను.విక్రాంత్ రెడ్డి తెలుసా అని అడిగారు. విక్రాంత్ రెడ్డితో ఎలాంటి ఆర్థిక లావాదేవీలు జరుపలేదు. సందూర్ పవర్ కంపెనీలో 22 సంవత్సరాల క్రితం జరిగిన ఆర్థిక లావాదేవీల గురించి అడిగారు. కొన్ని సంవత్సరాల క్రితం జరిగిన ట్రాన్సాక్షన్స్ గురించి ఇప్పుడు చెప్పడం కుదరదని చెప్పాను.. అని విజయసాయిరెడ్డి అన్నారు.

అక్టోబర్,



## జర్నలిస్టులకు ప్రత్యేక లీగల్ సెల్ కు న్యాయశాఖ మంత్రి ఫరూక్ హామీ




ప్రజాభూమి, నంద్యాల

జర్నలిస్టులకు ప్రత్యేక లీగల్ సెల్ ఏర్పాటు చేసి ఉచిత న్యాయం అందించాలని కోరుతూ న్యాయశాఖ మంత్రి ఫరూక్ ఎన్. ఎం. డి ఫరూక్ కు ఆంధ్రప్రదేశ్ జర్నలిస్టుల యూనియన్ (ఏపీజేయూ) రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కాకుమాను వెంకట వేణు, ప్రధాన కార్యదర్శి గాదంశెట్టి శేఖర్ బాబు, సహాయ కార్యదర్శి బొడ్డు కృష్ణ భగవాన్, నంద్యాల జిల్లా అధ్యక్షుడు నందవరం శ్రీనివాసులు వినతి పత్రాన్ని అందజేశారు. రాష్ట్రంలోని ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టులు, ఎడిటర్లు, కెమెరామెన్లు, ఫోటోగ్రాఫర్లకు అక్రిడేషన్లు మంజూరు చేసే విధంగా కృషి చేయాలని, ఎన్నో ఏళ్లుగా వివిధ మాధ్యమాలలో పనిచేస్తు జర్నలిజం వృత్తిగా పనిచేస్తూ గత ప్రభుత్వంలో అక్రిడిటేషన్ రాని, లేని వారికి కూడా ఇళ్ల స్థలాల మంజూరు విషయంలో ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు. అలాగే జిల్లాలో జర్నలిస్టులకు విధి నిర్వహణలో ఎదురవుతున్న అనేక ఆటంకాలను, జర్నలిస్టులపై దాడులు, తప్పుడు కేసులు బనాయించడం వంటి వాటి నుండి రక్షణ కొరకు జిల్లా అటాక్ అండ్ అట్రాసిటీ కమిటీ ఏర్పాటు చేయించవలసినదిగా కోరారు. కోరుచున్నాము. గత ప్రభుత్వం ఇలాంటి కమిటీని వేయకుండా నిలిపి వేసినదని, ప్రస్తుతం మంచి ప్రభుత్వంగా పేరొందిన మన తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి వచ్చినందున జర్నలిస్టుల సంక్షేమ కోసం వారి రక్షణ కోసం తమరు చొరవ తీసుకోవాల్సిందిగా కోరారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ప్రతి జిల్లాలో దగాపడ్డ లేదా అన్యాయానికి గురైన జర్నలిస్టులకు ప్రత్యేక లీగల్ సెల్ ద్వారా ఉచిత న్యాయ సహాయం అందించాలన్నారు. తమరు మా యందు దయవుంచి నంద్యాల జిల్లాలోని. జర్నలిస్టులతోపాటు రాష్ట్రవ్యాప్తంగా సమస్యలు ఎదుర్కొంటున్న జర్నలిస్టులకు కూడా మేలు జరిగే విధంగా న్యాయం చేయాలని కోరారు. వినతి పత్రాన్ని చదివిన మంత్రి ఫరూక్ సానుకూలంగా స్పందించారు.

## సబ్ జైలును సందర్శించిన న్యాయమూర్తి.

ప్రజా భూమి భీమవరం



ఉమ్మడి జిల్లాల న్యాయ సెవాధికార సంస్థ ఆదేశాల మేరకు నర్సాపురం 10వ అధనపు జిల్లా న్యాయ మూర్తి పి. విజయ దుర్గ సోమవారం సాయంత్రం నర్సాపురం ఉప కారాగారాన్ని సందర్శించారు. జైల్ ముద్దాయిలకు సంభందిత పోలీస్ వారి నుండి తదుపరి వాయిదాలు తెలుస్తున్నది లేనిదీ, , ఉచిత న్యాయ సలహాదారు లు పనితీరును, ప్రిజన్ లీగల్ ఎయిడ్ క్లినిక్ సభ్యుల పనితీరును సబ్ జైల్ అధికారిని అడిగి తెలుసుకున్నారు. నిందితుల కేసు వివరాలు, వారికి అందిస్తున్న ఆహార పదార్థాలు, మంచినీటి సౌకర్యాలు, అనారోగ్యంగా ఉన్న వారికి అందించే వైద్య సదుపాయాలు తదితర విషయాలను ముద్దాయిలకు అడిగి తెలుసుకున్నారు. ఉచిత న్యాయ సలహాదారులు జైల్ ముద్దాయిలకు అందించే న్యాయ సహాయం పై ఆరా తీశారు. జైల్ ప్రాంగణంలో ఉన్న ఉచిత న్యాయ సహాయ కేంద్రాన్ని అవసరమైన వారు ఉపయోగించుకోవాలని తెలిపారు. జైల్ ముద్దాయిలకు నియమించబడిన ఉచిత న్యాయ సలహాదారులందరూ భాధ్యతగా పని చేయాలని ఈ సందర్భంగా మాట్లాడారు. వంటశాల, స్టోర్ రూం ను, తనిఖీ చేశారు.
ఉప కారాగారం పర్యవేక్షణాధికారి టి. అప్పారావు, జైల్ సిబ్బంది, లీగల్ ఎయిడ్ కౌన్సిల్స్ వెంకటేశ్వరరావు, కె.చిట్టి పద్మజ జైల్ సిబ్బంది పాల్గొన్నారు.

## : జిల్లాలో జలశక్తి అభియాన్ కింద చేపట్టిన జల సంరక్షణ ప్రాజెక్ట్ లు పై ప్రత్యేక శ్రద్ధ.

### జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి.

ప్రజాభూమి భీమవరం

సోమవారం కలెక్టర్ క్యాంప్ కార్యాలయం నందు జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి తో జల శక్తి అభియాన్ సెంట్రల్ నోడల్ అధికారి మరియు అగ్రికల్చర్, ఫార్మర్స్ వెల్ఫేర్ డైరెక్టర్ డాక్టర్ జితేంద్ర సింగ్ సమావేశమై జిల్లాలో జలశక్తి అభియాన్ కార్యక్రమం కింద చేపట్టిన పనుల పురోగతిపై సంబంధిత అధికారులతో సమీక్షించారు. జల్ శక్తి అభియాన్ క్యాచ్ ద రెయిన్ – 2024 "నారీ శక్తి సే జల్ శక్తి" అనే థీమ్‌తో నీటి సంరక్షణ రంగంలో మహిళలు పోషించే కీలక పాత్రను నొక్కిచెప్పడం ద్వారా అమలు చేయడం జరుగుతుంది. గతంలో జిల్లాలో చేపట్టిన జల శక్తి అభియాన్ పనులను సెంట్రల్ టీం వర్షాకాలం ముందు పరిశీలించడం జరిగింది. ఇప్పుడు మరల వర్షాకాలం సీజన్ అనంతరం జల శక్తి అభియాన్ పనుల పురోగతిపై క్షేత్రస్థాయిలో పరిశీలించేందుకు సెంట్రల్ టీం డిసెంబర్ 6 నుండి 8వ తేదీ వరకు జిల్లాలో ఆకువీడు, ఉండి మండలాల్లో పర్యటించి క్షేత్రస్థాయిలో పనుల పురోగతిని పరిశీలించడం జరుగుతుంది. జె ఎస్ ఏ సెంట్రల్ నోడల్ అధికారితో పాటు సైంటిస్ట్ మౌనిక కూడా జిల్లాకు రావడం జరిగింది. తొలుత ఈ సమావేశంలో జిల్లాలో చేపట్టిన జల శక్తి అభియాన్ పనుల పురోగతిపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా జే ఎస్ ఏ జిల్లా నోడల్ అధికారి మరియు డ్వామా పిడి డాక్టర్ కే సిహెచ్ అప్పారావు వివరించారు. అనంతరం జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి మాట్లాడుతూ జిల్లాలో జల శక్తి అభియాన్ పనుల అమలు పర్యవేక్షణకు జిల్లా, మండల, గ్రామ స్థాయిలలో కమిటీలను వివిధ శాఖల అధికారులతో ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. అధికారులందరూ టీం వర్క్ తో పనిచేయడం జరుగుచున్నదని ఈ సందర్భంగా తెలిపారు. సెంట్రల్ టీం నెక్స్ట్ విజిట్ నాటికి నూరు శాతం పనుల పురోగతికి కృషి చేస్తామన్నారు. జిల్లాలో ఎంజిఎన్ఆర్ఇజిఎస్ కింద వాటర్ కన్వర్ కన్వర్జేషన్, వాటర్ హార్వెస్టింగ్ స్ట్రక్చర్స్ ను సుమారు రూ.928 లక్షల విలువ కలిగిన 8,580 పనులను చేపట్టడం జరిగిందన్నారు. వీటిలో ఇరిగేషన్ చానల్స్, రింగ్ ట్రెంచెస్, క్యాటిల్, ఇతర నీటి ట్యాంకులు, ఫాం పాండ్స్, ఎమ్ఐ ట్యాంక్స్, రూఫ్ వాటర్ హార్వెస్టింగ్ స్ట్రక్చర్స్ ఉన్నాయని తెలిపారు. అలాగే జల జీవన్ మిషన్ కింద 998 పనులను సుమారు రూ.23,304 లక్షల వ్యయంతో చేపట్టడం జరిగిందని, ఇప్పటివరకు 554 పనులను పూర్తి చేయడం ద్వారా సుమారు రూ.8,388 లక్షలను ఖర్చు చేయడం జరిగింది అన్నారు. 444 పనులు వివిధ దశలో ఉన్నాయన్నారు. హర్ గర్ జల్ పథకం కింద జిల్లాలోని 294 గ్రామాల్లోని 402 గ్రామపంచాయతీలో 29 పనులను చేపట్టి 21 పనులను పూర్తి చేయడం జరిగిందని ఇంకా 8 పనులను పూర్తి చేయాల్సి ఉందన్నారు.జల శక్తి అభియాన్ సెంట్రల్ నోడల్ అధికారి మరియు అగ్రికల్చర్, ఫార్మర్స్ వెల్ఫేర్ డైరెక్టర్ డాక్టర్ జితేంద్ర సింగ్ మాట్లాడుతూ జిల్లాలో జలశక్తి అభియాన్ కింద చేపట్టిన పనుల పురోగతి బాగుందని, అధికారులు టీం వర్క్ తో పని చేస్తున్నారని అభినందించారు. ఇదే స్ఫూర్తితో చేపట్టిన పనులను త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారుఈరోజు జె ఎస్ ఏ సెంట్రల్ నోడల్ అధికారి బృందం, జె ఎస్ ఏ జిల్లా నోడల్ అధికారులు, జిల్లా కమిటీ సభ్యులతో కలిసి ఆకివీడు మండలంలోని చిన్న కాపవరం, పెద్ద కాపవరం గ్రామాలలో పర్యటించి మొక్కలు నాటిన పనులను, అమరిట్ సరోవర్ పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించి జరుగుచున్న పనులపట్ల సంతృప్తిని వ్యక్తం చేశారు.ఈ సమావేశంలో జెఎస్ఏ సైంటిస్ట్ మౌనిక, జె ఎస్ ఏ జిల్లా నోడల్ అధికారులు మరియు డ్వామా ప్రాజెక్ట్ డైరెక్టర్ డాక్టర్ కే సిహెచ్ అప్పారావు, జిల్లా ఆర్డబ్ల్యూఎస్ అధికారి నాగేశ్వరరావు, జె ఎస్ ఏ జిల్లా కమిటీ సభ్యులు జిల్లా వ్యవసాయ శాఖ అధికారి జెడ్ వెంకటేశ్వరరావు, సిపిఓ శ్రీనివాసరావు, జిల్లా ఉద్యానవన శాఖ అధికారి , జిల్లా స్థాయి కమిటీ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



## ఏపిజేయు నంద్యాల జిల్లా కమిటీ ఏకగ్రీవ ఎన్నిక

**- నంద్యాల జిల్లాలో ఏపిజేయు నూతన జిల్లా కార్యవర్గం ఎన్నిక చేసిన రాష్ట్ర నాయకులు.**
**- ఏపీజేయు నంద్యాల జిల్లా అధ్యక్షుడిగా నందవరం శ్రీనివాసులు ఏకగ్రీవ ఎన్నిక.**

ప్రజాభూమి, నంద్యాల



నంద్యాల పట్టణంలోని స్థానిక ఏపిజేయు యూనియన్ జిల్లా కార్యాలయంలో ఆదివారం నాడు జిల్లా కన్వీనర్ నందవరం శ్రీనివాసులు అధ్యక్షతన జిల్లా కార్యవర్గ సమావేశాన్ని నిర్వహించారు.రాష్ట్రంలో జర్నలిస్టుల సమస్యల పై ఆంధ్రప్రదేశ్ జర్నలిస్టుల యూనియన్ నిరంతర పోరాటం చేస్తుందని ఏపిజేయు రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కాకుమాను వెంకట వేణు, ప్రధాన కార్యదర్శి గాదం శెట్టి శేఖర్ బాబు,రాష్ట్ర సహాయ కార్యదర్శి కృష్ణ భగవాన్ పేర్కొన్నారు. నంద్యాల పట్టణంలోని ఆంధ్ర ప్రదేశ్ జర్నలిస్టుల యూనియన్ జిల్లా కార్యాలయంలో ఆదివారం ఏర్పాటు చేసిన జిల్లా కార్యదర్శి సమావేశాన్ని జిల్లా కన్వీనర్ నందవరం శ్రీనివాసులు అధ్యక్షతన నూతన జిల్లా అధ్యక్షులుగా నందవరం శ్రీనివాసులు, ఉపాధ్యక్షులుగా శీలం అంకిరెడ్డి, ఆర్గనైజింగ్ సెక్రటరీ సి.నాగేంద్ర, కమ్మరి మల్లికార్జున, జాయింట్ సెక్రెటరీ షేక్. మౌలాలి, కోశాధికారి బాల వీరయ్య , జిల్లా కార్యవర్గ సభ్యులుగా ఆల్వకొండ ప్రేమ్ కుమార్, సి.శ్రీనివాసులు, పాలకీటి మధుసూదన్, కొరటాల కొరటాల మహేష్, సి.కిరణ్, నాగన్న ఏకగ్రీవ ఎన్నిక చేశారు.అనంతరం ఈసమా వేశంలో రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కాకుమాను కె. వెంకట వేణు మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా జర్నలిస్టుల హక్కుల కోసం నిరంతరం పోరాటం చేస్తూనే ఉంటుందని అన్నారు. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గాదంశెట్టి శేఖర్ బాబు మాట్లాడుతూ రాష్ట్రంలో జర్నలిస్టుల సమస్యలతో పాటు ప్రింట్ మీడియాలో చిన్న మధ్య తరగతి మరియు దిన వార మాస పక్ష పత్రికలకు అన్యాయం జరగకుండా అన్ని జిల్లాలలో స్థానిక జిల్లా నాయకత్వంతో కలిసి రాష్ట్ర వ్యాప్తంగా సమస్యలను పరిష్కరించడానికి ముందుంటుం దని తెలిపారు. ఎలక్ట్రానిక్ మీడియాలో కూడా పనిచేస్తున్న వివిధ స్థాయిలో జర్నలిస్టుల కోసం నిరంతరం రాష్ట్ర కార్యవర్గం శ్రమిస్తుందన్నారు. రాష్ట్ర సహాయ కార్యదర్శి బొడ్డు కృష్ణ భగవాన్ మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా తక్కువ కాలంలో జర్నలిస్టుల సమస్యలను తెలుసుకుంటూ పరిష్కరించే విధంగా ముందడుగు వేస్తుందని ఆంధ్రప్రదేశ్ జర్నలిస్టుల యూనియన్ ఎపిజెయు ప్రత్యేకతని తెలియజేశారు. ఈ సమావేశంలో ఏపీజేయు జిల్లా యూనియన్ సభ్యులు హాజరయ్యారు.

## జాతీయ కుష్టు వ్యాధి నిర్మూలన కార్యక్రమం (ఎన్ ఎల్ పి ) విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్లాలి

**జనవరి 20 నుండి ఫిబ్రవరి 2 తేది వరకు ప్రత్యేక ప్రచార కార్యక్రమాలు**
**1310 బృందాలతో 6,41,680 గృహాల సందర్శన**
**- జెసి చిన్న రాముడు**

ప్రజా భూమి ప్రతినిధి రాజమహేంద్రవరం



తూర్పుగోదావరి జిల్లాలో జాతీయ కుష్టు వ్యాధి నిర్మూలన కార్యక్రమం కింద లెప్రసీ వ్యాధికి గురైన వారిని గుర్తించడంలో ప్రచారం (ఎల్ సి డి సి ) ద్వారా ప్రజల్లోకి వెళ్ళాలని, విస్తృత స్థాయిలో చైతన్యం తీసుకుని రావాలని జిల్లా జాయింట్ కలెక్టర్ ఎస్ చిన్న రాముడు పేర్కొన్నారు.సోమవారం కలెక్టరేట్ పి జి ఆర్ ఎస్ సమావేశ మందిరంలో జాతీయ లెప్రసీ నిర్మూలన కార్యక్రమం లెప్రసీ కేస్ డిటెక్షన్ క్యాంపెయినింగ్ ప్రచార కరపత్రాలు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ ఎస్ చిన్న రాముడు మాట్లాడుతూ , లెప్రసి వ్యాధి ఉన్నవారిని ముందస్తుగా గుర్తించడం, కమ్యూనిటీ లో వ్యాప్తి చెందకుండా నివారణ చర్యలు సమర్థవంతంగా చేపట్టడం జాతీయ లెప్రసీ నిర్మూలన కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశ్యం అన్నారు. ఇందు కోసం ఈ నెల 20 తేదీ నుండి ఫిబ్రవరి 2 తేదీ వరకు ప్రత్యేక ప్రచార కార్యక్రమాలను సమన్వయ శాఖల ఆధ్వర్యంలో చేపట్టనున్నట్లు తెలిపారు. ఇందు కోసం క్షేత్ర స్థాయిలో 1310 బృందాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు . ఒక ఆశా, ఒక పురుష వాలంటీర్ కలిగిన బృందాలతో 6,41,680 గృహాల సందర్శన చేయనున్నట్లు జెసి చిన్న రాముడు పేర్కొన్నారు. కమ్యూనిటీ లేప్రసి వ్యాప్తిని అరికట్టడానికి , వ్యాధి ఉన్నవారిని గుర్తించడం మరియు వాటిని ముందుగానే గుర్తించి తగిన చికిత్స అందించడం ఈ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశ్యం అన్నారు. జిల్లా లేప్రసి నివారణ అధికారి డా ఎన్ వసుంధర మాట్లాడుతూ, ఐ ఈ సి కార్యకలాపాలను సమర్థవంతంగా నిర్వర్తించడానికి పిహెచ్‌సిలు మరియు సచివాలయం స్థాయిలో ఆరోగ్య కార్యకర్తలందరికీ శిక్షణసూక్ష్మ ప్రణాళిక తయారీ చెయ్యడం జరిగిందన్నారు. వైద్యాధికారి మరియు జిల్లా బృందాల పర్యవేక్షణలో జిల్లాలోని ప్రజలందరికీ కుష్టు వ్యాధి సంకేతాలు మరియు లక్షణాలను వివరించడం, విశ్లేషించడం మరియు సమీక్షించడం, బృందాలు, పర్యవేక్షణ చేసి అభిప్రాయ సేకరణ చేయనున్నట్లు తెలిపారు. ఇందుకోసం రెవిన్యూ, పంచాయతీ , మునిసిపల్ , సమాచార శాఖ ఇతర అనుబంధ శాఖల సమన్వయంతో విస్తృత స్థాయిలో చైతన్యం కలిగించే కార్యక్రమాలు చేపట్టడం జరుగుతున్నట్లు వివరించారు.ఈ పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమంలో జాయింట్ కలర్ తో పాటు జిల్లా రెవెన్యూ అధికారి టి సీతారామ మూర్తి, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా. కె వెంకటేశ్వరరావు, జిల్లా లేప్రసి నియంత్రణా అధికారి ఎన్ వసుంధర, సిపివో ఎల్ . అప్పలకొండ, జిల్లా గ్రామ పంచాయతీ అధికారి ఎమ్. నాగలత తదితరులు పాల్గొన్నారు.

## అబాకస్ లో ఉషోదయ పాఠశాల విద్యార్థుల ప్రతిభ

ప్రజాభూమి, హిందూపురంటౌన్



విశ్వం ఎడిటెక్ ఆధ్వర్యంలో ధర్మవరం పట్టణంలోని స్థానిక ఆదిత్య ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో అబాకస్ ,వేదిక్ మ్యాథ్స్ జోనల్ స్థాయిలో పోటీల్లో హిందూపురం మండలం పెద్ద గుడ్డంపల్లికి చెందిన ఉషోదయ పాఠశాల, పట్టణంలోని బాలాజీ ఉషోదయ విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబరిచారు. ఈ పరీక్షలలో వివిధ పాఠశాల చెందిన విద్యార్థులు పాల్గొనగా ఆయా పాఠశాలలకు చెందిన కరస్పాండెంట్ కే.శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న పాఠశాల విద్యార్థులు చరణ్, మైత్రి అత్యంత ప్రతిభ కనబరిచారు ,ఈ విద్యార్థులు వేదిక్ మాథ్స్, వాల్యూం వన్, అబాకస్ జూనియర్ లెవెన్ వన్ లో ,జోనల్ స్థాయిలో ప్రథమ స్థాయిలో నిలిచి రాష్ట్రస్థాయిలో ఎంపికైనారు. ప్రతిభ కనబరిచిన విద్యార్థులను పాఠశాల కరస్పాండెంట్ శ్రీనివాస్ రెడ్డి, కిరణ్మయిరెడ్డి , ఏజిఎం రవీంద్రారెడ్డి, ప్రిన్సిపాల్ శివరాం, పరిపాలన అధికారులు లక్ష్మీ, అరుణకుమారి, ఉపాధ్యాయులు తదితరులు అభినందించారు. డివిజన్ సాయి, రాష్ట్రస్థాయిలో ఎంపికైన విద్యార్థులను అభినందిస్తూ సోమవారం ఉషోదయ పాఠశాలలో అభినందసభను ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి హిందూపురం మండల విద్యాధికారి గంగప్ప హాజరైరు. ఈ సందర్భంగా ఎంఈఓ మాట్లాడుతూ, అబాకస్ ,వేదిక్ గణితం విద్యార్థులకు బోధించడం వల్ల గణితం పట్ల కష్టమనే భావన ఉండదని, సులభంగా విద్యార్థులు గణిత నేర్చుకుంటారని తెలిపారు. కరస్పాండెంట్ శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ, అభివృద్ధి చెందుతున్న సాంకేతిక పరిజ్ఞానం అనుగుణంగా భవిష్యత్తులో ఉన్నత స్థాయి అధిరోహించడానికి ఇలాంటి పరీక్షలు రాయడంలో ఖచ్చి తత్వం , వేగం ముఖ్యమని తెలియజేశారు .ఈ సందర్భంగా అర్హత సాధించిన విద్యార్థుల తల్లిదండ్రులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆయా పాఠశాల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## అనారోగ్యంతో సీనియర్ జర్నలిస్టు దేవప్రసాద్ మృతి

ప్రజాభూమి, అనంతపురము



నగరంలో దాదాపు 30 సంవత్సరాలుగా మీడియా రంగంలో నిమగ్నమైన ప్రముఖ సీనియర్ పాత్రికేయులు నందినేని దేవప్రసాద్ అనారోగ్యంతో చివరి శ్వాస వదిలారు. కొన్ని రోజులుగా నగరంలోని ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న ఆయన సోమవారం సాయంత్రం అసువులు రాశారు. 1995లో సిటీ కేబుల్ పాత్రికేయునిగా వృత్తిలోకి వచ్చిన ఆయన, 1996 నుండి తేజ టీవీ, జెమినీ విలేకరిగా దాదాపు 20 సంవత్సరాలు పాటు కొనసాగారు. ఆ సంస్థ మూతపడడంతో కొన్ని ఇతర చానల్స్ లో పనిచేశారు. 1983లో తెలుగు విద్యార్థి విభాగంలో కీలకంగా పనిచేసిన ప్రసాద్, ఆ తర్వాత తెలుగు యువతలో కీలక పదవి నిర్వహించారు. తెలుగుదేశం పార్టీ అభివృద్ధి కోసం తన ఆస్తులను పణంగా పెట్టి విలువైన తన ఆస్తులను పోగొట్టుకున్నారు. విలువల కోసం కోట్ల రూపాయలను తృణప్రాయంగా త్యజించారు. అవివాహితుడైన ఆయనకు సమీప బంధువులు ఎవరూ లేకపోవడంతో మంగళవారం ఉదయం పాత్రికేయులే అంత్యక్రియలు నిర్వహించనున్నారు. దేవ ప్రసాద్ మృతి పట్ల అనంతపురం ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. అలాగే ఆయన మృతికి సీనియర్ పాత్రికేయులు తలారి రామాంజనేయులు, ఏపీయూడబ్ల్యూజే రాష్ట్ర కౌన్సిల్ మాజీ సభ్యులు కే పి. కుమార్, జిల్లా శాఖ అధ్యక్షుడు పయ్యావుల ప్రవీణ్, రమేష్ రెడ్డి, డేవిడ్, ఏపి గ్రంథాలయ పరిషత్ పూర్వ సభ్యులు, కవి గుత్తా హరిసర్వోత్తమ నాయుడు, తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు.ఆయనతో కలిసి జర్నలిస్టుగా పనిచేసిన రోజులు మర్చిపోలేనివి జర్నలిజానికి వెన్న తెచ్చిన వ్యక్తి అని జీవీఎస్ఎస్ రాష్ట్ర అధ్యక్షులు వశంకర్ నాయక్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. కాగా , దేవాప్రసాద్ తీవ్ర అనారోగ్యంతో సోమవారం సాయంత్రం మృతి చెందిన సంఘటన తెలుసుకున్న ఎంఎల్ఏ దగ్గుపాటి ప్రసాద్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మీడియా రంగంలోనే కాకుండా , అనేక సేవలు అందించిన ప్రసాద్ గురించి ఎంత చెప్పిన తక్కువే అవుతుందని ఎమ్మెల్యే అభిప్రాయపడ్డారు. సిటీ కేబుల్ నుంచి తన ప్రస్థానాన్ని ప్రారంభించి సుదీర్ఘకాలం పాటు మీడియా రంగంలో పనిచేసిన ఆయన సేవలు వెలకట్టలేనవన్నారు. ఏ రోజు స్వార్థ ప్రయోజనాల కోసం ఆయన పనిచేయలేదన్నారు. ఆయన ఆత్మకు శాంతి కలగాలని భగవంతున్ని ప్రార్థిస్తున్నట్లు తెలిపారు.

## సాంస్కృతి సాంప్రదాయాలు భావితరాలకు తెలియజేయాలి.

**కార్మిక శాఖ మంత్రి సుభాష్.**
**12 నుంచి 14 వరకు సంక్రాంతి ఉత్సవ్ 2కె25 సంబరాలు**
**వి ఎస్ఎం కళాశాల వేదికగా మెగా సంబరాలకు శ్రీకారం.**

ప్రజాభూమి,రామచంద్రపురం

మన సంస్కృతీ సాంప్రదాయాలను భావి తరాలకు అందించి వాటిని సంరక్షించాలనే సంకల్పంతో జనవరి 12 నుంచి 14 వరకూ రామచంద్రపురంలోని వివిఎస్ఎం కళాశాల ప్రాంగణంలో సంక్రాంతి ఉత్సవ్ 2కె25 పేరుతో మెగా సంబరాలు నిర్వహిస్తున్నట్టు రాష్ట్ర కార్మిక శాఖ మాత్యులు వాసంశెట్టి సుభాష్ పేర్కొన్నారు. సోమవారం రామచంద్రపురం క్యాంపు కార్యాలయంలో సంక్రాంతి ఉత్సవ్ 2కె25 గోడ పత్రికను ఆవిష్కరించి అనంతరం మంత్రి సుభాష్ మీడియాతో మాట్లాడారు. తెలుగు ప్రజలకు సంక్రాంతి పండుగ చాలా ప్రత్యేకమైనదని, ఆ పండుగ ప్రత్యేకత భావితరాలకు తెలియజేయడంతో పాటు, రామచంద్రపురం నియోజకవర్గంలోని ప్రజలంతా ఉత్సాహంగా, ఉల్లాసంగా సంక్రాంతి పండుగ జరుపుకోవాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమం ఏర్పాటు చేశామన్నారు. సంక్రాంతి ఉత్సవ్ 2కె25 వేడుకలు భోగి మంటలతో ప్రారంభమై మహిళలకు ముగ్గుల పోటీలు, యువతీ యువకుల కొరకు సంగీతా విభావరి, పిల్లల మనసును దోచే చూడ చక్కని ఆటలు, గోదావరి జిల్లాల ఆత్మీయ ఆతిథ్యాన్ని అందరికీ పరిచయం చేసేలా రకరకాల పిండి వంటలు, పిల్లలకు పతంగులు, వివిధ రకాల సాంస్కృతిక కార్యక్రమాలు, జబర్దస్త్ కామెడీ షోలు వంటి వినోదభరితమైన కార్యక్రమాలు ఏర్పాటు చేశామన్నారు. మహిళలకు ముగ్గుల పోటీ ఏర్పాటు చేసి బహుమతులు అందజేస్తామన్నారు. మూడు రోజుల పండగ సంబరాల కార్యక్రమాల పూర్తి వివరాలు తెలియజేస్తామన్నారు. రామచంద్రపురం నియోజకవర్గం ప్రజలు ఐక్యతతో, సుఖ సంతోషాలతో జీవించాలనే సదుద్దేశంతో ఈ కార్యక్రమాలు ఏర్పాటు చేసామన్నారు. రామచంద్రాపురం పట్టణంలోని వి ఎస్ ఎం కళాశాల ప్రాంగణంలో అంగరంగ వైభవంగా జరిగే ఈ మహా సంక్రాంతి వేడుకల్లో మహిళలు, పిల్లలు, యువతీ యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొని, మరుగున పడుతున్న మన సంస్కృతీ సాంప్రదాయాలను భవిష్యత్తు తరాలకు వారసత్వంగా అందించే ఈ బృహత్తర కార్యక్రమంలో పాల్గొనాలని మంత్రి వాసంశెట్టి సుభాష్ పిలుపునిచ్చారు. గోడ పత్రిక ఆవిష్కరణ కార్యక్రమంలో కూటమి మహిళా ప్రతినిధులు, కార్యకర్తలు పాల్గొని మహిళలు, పిల్లల కోసం పలుసాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేసిన రాష్ట్ర మంత్రివర్యులు సుభాష్ కు కృతజ్ఞతలు తెలిపారు.



ప్రజాభూమి

ఏలూరు

## అందరూ హాజరుకండి..మాల సంఘాల జేఏసీ

ప్రజాభూమి, ఏలూరు:



కొత్త సంవత్సరం సందర్భంగా ఏలూరు ఎమ్మెల్యే బడేటి రాధా కృష్ణయ్యని సోమవారం మాల సంఘాల జేఏసీ కలసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియ జేయడం జరిగింది. ఈ సందర్భంగా మాలల భవనం గురించి మాట్లాడి, ఎమ్మెల్యే ని నిర్మాణంలో ఉన్న మాల భవన్ ను సందర్శించమని మాల జేఏసీ తరఫున కోరగా వారు సానుకూలంగా స్పందించి నేడు జన్మభూమి పార్క్ పక్కన ఉన్న మన మాల భవనాన్ని పరిశీలించడానికి వస్తున్నట్లు తెలిపారని జేఏసీ నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమానికి . మాల సంఘాల నాయకులు, మాల సోదర, సోదరి మణులు హాజరుకావాలని మాల సంఘాల జేఏసీ పిలుపు నిచ్చింది.

## ఎస్సీ కులాల జాబితాలో పేర్లను పరిశీలించుకోండి..

### తెదేపా రాష్ట్ర ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు జాలా బాలాజీ

ప్రజాభూమి, ఏలూరు:



గ్రామ సచివాలయాల్లో పెట్టిన షెడ్యూల్డ్ కులాల జాబితాలోని పేర్లను టిడిపి రాష్ట్ర ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు జాలా బాలాజీ పరిశీలించారు. ఈ మేరకు సోమవారం3 డివిజన్ గ్రామ సచివాలయంలో పెట్టిన షెడ్యూల్డ్ కులాల జాబితాను పరిశీలించి సదరు విఆర్వోల నుండి వివరాలను అడిగి తెలుసుకుని షెడ్యూల్డ్ కులాల జాబితాలో లోపాలను గుర్తిస్తే ఆ లోపాలను సదరు వ్యక్తికి తెలియచేసి లోపాలను సవరించాలని విర్వోలతో మాట్లాడారు. షెడ్యూల్డ్ కులాలకు సంబంధించిన ప్రజలందరూ గ్రామ సచివాలయాల్లో వారి పేర్ల జాబితా సక్రమంగా వుందో లేదో మంగళవారం లోపు పరిశీలించుకుని లోపాలు ఉంటే విఆర్వో ల ద్వారా లోపాలను సవరించుకోవాలని ఈ సందర్భంగా జాలా బాలాజీ తెలియచేసారు.

## దైవజ్ఞ రత్న బిరుదు అందుకున్న సుదర్శనం దుర్గ బాబు

ప్రజా భూమి, కామవరపుకోట




రాష్ట్రవ్యాప్తంగా జ్యోతిష్యం వాస్తు సిద్ధాంతాల పైన సెమినార్ నిర్వహించి ఉత్తమ ప్రదర్శన కనబరిచిన ఏలూరు జిల్లా కామవరపుకోట మండలంలోని సుదర్శన రామ దుర్గాచార్యులు ఉత్తమ అవార్డు దైవిజ్ఞ రత్న అవార్డు అందుకున్నారని సుదర్శనం శ్రీనివాస చార్యులు చెప్పారు. విశాఖపట్నంలో డైమండ్ పార్కు వద్ద ఉన్న హెూటల్ రిస్ట్ కంపార్ట్ గ్రాండ్ హెూటల్ లో జరిగిన విశ్వ జ్యోతి జ్యోతిష విజ్ఞాన సంస్థ వారిచే నిర్వహించిన సెమినార్లో జ్యోతిష్యం వాస్తు మీద ప్రజెంటేషన్ ఇవ్వడం జరిగినది. దాన్ని అనుసరించి దైవజ్ఞరత్న అనే బిరుదుని ప్రదానం చేశారు. దుశ్శాలువా, జ్ఞాపిక మరియు సర్టిఫికెట్ ఇచ్చి అదిరథమహారథుల మధ్య సత్కరించిరించారు. కామవరపుకోటలో పీఠం వద్ద ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు ఆయన చెప్పారు. అవార్డు గ్రహీతను కామవరపుకోటలోని అభినందించారు. ఆయనకు జిల్లాలోని అభినందనలు తెలుపుతున్నారు.

## భగత్ సింగ్ కాలనీకి రోడ్లు వేయాలి: సిపిఎం

ప్రజాభూమి, జీలుగుమిల్లి



మండల కేంద్రంలోని భగత్ సింగ్ కాలనీకి సిసి రోడ్లు వేయాలని సిపిఎం జీలుగుమిల్లి కమిటీ డిమాండ్ చేసింది. కాలనీ కమిటీ కాలనీ కార్యదర్శి వెంకటలక్ష్మి అధ్యక్షతన జరిగింది సమావేశంలో జీలుగుమిల్లి కార్యదర్శి అప్పారావు పార్టీ మండల కమిటీ సభ్యులు కొండలరావు మాట్లాడుతూ మండల కేంద్రం దీనికి మళ్లీ పంచాయతీ పరిధిలో అన్ని కాలనీలకు కోటి రూపాయలకు పైగా సిసి రోడ్లు వేయటం అభినందన ఏమన్నారు. భగత్ సింగ్ కాలనీ మాత్రం విస్మరించి వివక్ష చూపటం అన్యాయమన్నారు. భగత్ సింగ్ కాలనీ గ్రామానికి చివర్లో100% పేదల నివసిస్తున్న కాలనీ అన్నారు. ఈ కాలనీ పై వివక్ష చూపి ఒక్క రోడ్డు కూడా ఇవ్వకపోవడం దారుణమన్నారు. జీలుగుమిల్లి సిపిఎం కమిటీ ఆధ్వర్యంలో పంచాయతీ పరిధిలో సమస్యల వలన రోడ్లు సర్వే చేసి 22 రోడ్లు గ్రామసభలో తీర్మానం పెట్టడం జరిగిందన్నారు. వాటిలో అత్యధిక శాతం రోడ్లు మంజూరైనప్పటికీ భగత్ సింగ్ కాలనీకి ఒక్క రోడ్డు కూడా ఇవ్వకపోవడం దారుణం అన్నారు. ప్రజా ప్రతినిధులు అధికారులు స్పందించి భగత్ సింగ్ కాలనీకి విద్యుత్ స్తంభాలు సిసి రోడ్లు డ్రైనేజీలు వెంటనే నిర్మించాలని వారు కోరారు. ఈ సమావేశంలో కాలనీ నాయకులు సూర్య కుమారి బిరా మనీ రామకృష్ణ సీత తదితరులు పాల్గొన్నారు.

## మృతి చెందిన రెండు కుటుంబాలకు జేకేసి ట్రస్ట్ ఆర్థిక సాయం

ప్రజాభూమి, వి.ఆర్.పురం.




ఆయుర్వేద వైద్యుడు జమాల్ ఖాన్, జె కె సి ట్రస్ట్ ద్వారా కూనవరం మండలం కూనవరం గ్రామంలో ఇటీవల మృతి చెందిన రెండు కుటుంబాలకు జమల్ ఖాన్ ట్రస్టు ద్వారా కుటుంబానికి ఐదు వేల రూపాయల చొప్పున రెండు కుటుంబాలకు సోమవారం ఆర్థిక సాయం అందించారు. ఈ సందర్భంగా మృతుల కుటుంబాల వారు మాట్లాడుతూ నిరుపేదలు అయిన మాకు జెకెసి ట్రస్ట్ చేసిన ఈ సహాయం అపన్న హస్తం అందిందని, దానికి జామల్ ఖాన్ కి కృతజ్ఞతలు తెలజేస్తున్నమని అన్నారు. ఈ కార్యక్రమంలో అరకు పార్లమెంటు అధికారి ఎడవల్లి భాస్కరరావు, మండల పార్టీ అధ్యక్షులు బరపాటి ప్రకాశరావు, సర్పంచ్ హేమంత్, చెలికాని ఉమామహేశ్వరరావు, షరీఫ్, వెంకటేశ్వరరావు, పారి సోమయ్య, హెచ్ రాము, ఎడ్ల రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

## మహిళా సంఘం (ఐద్వా) ఆధ్వర్యంలో సంక్రాంతి సంబరాలు

ప్రజాభూమి, వి.ఆర్ పురం

మండలం పెద్దమట్టపల్లి గ్రామంలో మహిళా సంఘం (ఐద్వా) ఆధ్వర్యంలో సంక్రాంతి సంబరాలులో భాగంగా స్థానిక మహిళలకు ముగ్గులు, ఆటలపోటీలను ఆదివారం నిర్వహించారు. ఆటల పోటీలలో గెలుపొందిన వారికి యం.పి.పి కారం లక్ష్మి, మాజీ యం.పి.పి సున్నం.నాగమ్మ, సర్పంచ్ వెట్టి.లక్ష్మి, చిన్నమట్టపల్లి మహిళా పోలీస్ దీపల చేతుల మీదుగా విజేతలకు బహుమతులను అందజేశారు. ఈ సందర్భంగా మహిళాసంఘం జిల్లా కార్యదర్శి ఐ.పద్మ మాట్లాడుతూ మహిళలు సమాజంలో జరుగుతున్న పరిణామాల పై అవగాహనను పెంచుకోవాలని, మహిళలపై జరుగుతున్న దాడులను అరికట్టడం కోసం ప్రభుత్వాలు కఠిన చట్టాలు తెచ్చి అమలు చేయాలని అన్నారు. ఈ కార్య క్రమంలో మహిళాసంఘం మండల కార్యదర్శి సున్నం.పార్వతి, మండలనాయకురాలు కారం.దారమ్మ పాల్గొన్నారు.




## సమాజ సేవలో స్కౌట్స్ అండ్ గైడ్స్ విద్యార్థులు మెడల్స్ పొందే అవకాశం ఉంది

ప్రజా భూమి, ఏలూరు

ఏలూరు జిల్లా, పశ్చిమ గోదావరి జిల్లాలలో పి యం శ్రీ పాఠశాలలో పనిచేయుచున్న ఉపాధ్యాయులకు స్కౌట్స్ మరియు గైడ్స్ ఉపాధ్యాయులుగా నాలుగవ తేదీ నుండి 10.వరకు ఏడు రోజులు రెసిడెన్సియల్ పద్ధతిలో 55 మందికి శిక్షణ ఇచ్చుటకు ఏలూరుకు సమీపంలో ఉన్న హేలాపురి ఇంజనీరింగ్ కళాశాల వేగవరంలో భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్ ఏలూరు జిల్లా విద్యాశాఖాధికారి వెంకటలక్ష్మమ్మ ఏర్పాట్లు చేశారు. స్కౌట్ కార్యదర్శి ఐనపర్తి భాస్కర్ కుమార్ పర్య వేక్షణలో స్కౌట్స్ వింగ్ వారికి యల్ ఓ సి డి.ప్రసాద్ ఏ యల్ టి , బిరుదుగడ్డ నాగేశ్వరరావు అడ్వాన్స్ ఏలూరు జిల్లా స్కౌట్స్ ట్రైనింగ్ కమిషనర్, శ్రీ స్వర్ణ



వెంకటేశ్వరరావు అడ్వాన్స్, గైడ్ వింగ్ కు యల్ ఓ సి రేలంగి ధనలక్ష్మి ఏ యల్ టి , కె పద్మ ప్రి ఏ ఎల్ టి సౌజన్య, శ్రీదేవి, చాంద్ బీబీ అడ్వాన్స్ ఉపాధ్యాయులకు శిక్షణ ఇస్తున్నారు. ఈ సందర్భంగా స్కౌట్ కార్యదర్శి ఐ భాస్కర్ మాట్లాడుతూ స్కౌట్స్ అండ్ గైడ్స్ ద్వారా విద్యార్థులు యందు పరిపూర్ణ మానసిక, ప్రవర్తన లో మార్పు తీసుకు రావచ్చును. సమాజసేవలో భాగస్వామ్యం కల్పించి, ఉన్నత విలువలు పెంపొందిం చవచ్చును, ముఖ్యంగా విద్యార్థులకు రాజ్య పురస్కార్, రాష్ట్రపతి పురస్కార్ అవార్డ్స్ ద్వారా విద్య,ఉద్యోగాలలో రిజర్వేషన్ సౌకర్యం పొందవచ్చని అని చెప్పారు.



## పోలవరం పరిహారాలు అందటంతో నిర్వాసితుల్లో ఆనందోత్సవాలు

### నరేంద్ర మోదీ, చంద్రబాబు, పవన్ కళ్యాణ్ చిత్ర పటాలకు పాలాభిషేకం .

ప్రజాభూమి, వేలేరుపాడు

ఎంతోకాలంగా ఎదురుచూస్తున్న పోలవరం ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీలు అనుకోకుండా ఖాతాదారులు ఖాతాల్లో జమ కావడంతో నిర్వాసితుల్లో ఆనందోత్సవాలు నెలకొన్నాయి. ఈ సందర్భంగా ఆదివారం

మండల కేంద్రంలోని అంబేద్కర్ కూడలి వద్ద ప్రధాని మంత్రి నరేంద్రమోదీ , ముఖ్యమంత్రి నారా.చంద్ర బాబు నాయుడుగా , ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ చిత్ర పటాలకు పాలాభిషేకం చేయటం జరి గింది. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు పాల్గొ న్నారు. ఈ సందర్భంగా మండల తెలుగుదేశం నాయ కులు అమరవరపు. అశోక్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం నిర్వాసితుల భాదలను అర్థం చేసుకుని ప్రభుత్వం వచ్చిన ఆరు నెలల్లోనే నిర్వాసితుల ఖాతాల్లో ఆర్అండ్ ఆర్ ఇతరత్రా ప్యాకేజీలు అన్ని ఒకేసారి నిర్వాసితుల బ్యాంక్ ఖాతాల్లో జమ చేయటం



జరిగిందనీ,ముఖ్యమంత్రి చంద్రబాబు నిర్వాశితులు అందరూ సంతోషంగా ఉండాలన్నదే వారి ఆశయం అని తెలిపారు. అలాగే బి జె పి పార్టీ మండల నూతన అధ్యక్షులు ఓలేటి.నాగ దుర్గ అనిల్ ( బాలకృష్ణ ) మాట్లాడుతూ నిర్వాసితులకు 10 రోజుల ముందే సంక్రాంతి వచ్చిందని, ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ మన రాష్ట్రానికి అన్నీ విధాలుగా సహకారం అందిస్తున్నారు అని, అలాగే పవన్ కళ్యాణ్ కూడా రాష్ట్రాభివృద్ధే లక్ష్యంగా ముందుకు వెళుతున్నారు అని అన్నారు. నిర్వాసితులు అందరూ కూడా ఈ వొచ్చిన నగదుని జాగ్రత్తగా సద్వినియోగం చేసుకుని సంక్రాంతి



పండుగ మంచిగా జరుపు కోవాలని అన్నారు. ఈ కార్యక్రమం లో తెలుగుదేశం సీనియర్ నాయకులు, ఎక్స్ జెడ్పిటిసి శాఖమూరి. సంజీవులు, ఎండీ. నకీమ్ నూపా. శ్రీరాములు, కట్టం. రాంబాబు, గొంది. నాగేశ్వ రావు, వి. మాధవరెడ్డి, కొవ్వశి. నరసయ్య, కుంజా. బాబు, పి. రామారావు, సరియం. రాజులు, కుంజా. రామారావు, చాపర్ల. శ్రీను, అమరావరపు. ఎంకన్న. సరిహద్దు. వీర్రాజు, చందా. కనకరావు, కొమ్మన. వెంకటేశ్వర్లు, పి.సీత రాముడు, కె. కృష్ణ, జె. శ్రీకాంత్, ఎం.సుబ్బారావు , మహిళా కార్య కర్తలు, బి జె పి పార్టీ మండల ప్రధాన కార్య దర్శి సారె. బాబ్జి, జనసేన పార్టీ నాయకులు బొద్దుల. శివరాం కూటమి నాయకులు కార్య కర్తలు తదితరులు పాల్గున్నారు.

## ముక్కోటి ఏకాదశి ప్రచార ఫ్లెక్సీ నీ ఆవిష్కరించిన ఉత్సవ కమిటీ

ప్రజాభూమి, వి.ఆర్.పురం.

మండలంలోని శ్రీరామగిరి గ్రామం వద్ద, గోదావరి శబరి జీవనదులు సంగమతీరంలో, ఏజన్సీ ప్రాంత గిరిజన, గిరిజనేతర ప్రజల ఆరాధ్య దైవమైన, రెండోవ భద్రాద్రిగా పేరుగాంచిన శ్రీసుందర సీతారామ చంద్రస్వామి దేవాలయ ముఖద్వారం వద్ద, ఈ నెల పదోవ తారీఖున జరగనున్న ముక్కోటి ఏకాదశి వేడుకల ప్రచార ఫ్లెక్సీ నీ, ఎండోమెంట్ అధికారులు, ప్రధానార్చకులు పురుషోత్తమా చార్యులు ఆద్వర్యంలో, ఆలయ ఉచ్చవ కమిటీ చేతుల మీదుగా సోమవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పలువురు కమిటీ సభ్యులు మాట్లాడుతూ ప్రతి ఏటా శ్రీరామగిరి ఆలయం వద్ద ముక్కోటి ఏకాదశి వేడుకలు ఘనంగా జరుగుతాయని, వేడుకలను తిలకించేందుకు వేలాది మంది భక్తులు వస్తుంటారని, దానికి అనుగుణంగా భక్తుల సౌకర్యార్థం అన్ని ఏర్పాట్లను చేశామని, ఈ ముక్కోటి పర్వదినం వేడుకలకు అత్యధిక సంఖ్యలో పాల్గొని, స్వామివారిని దర్శించుకుని,



సీతారామ చంద్ర స్వామి వారి కృపకు పాత్రులై, ఈ వేడుకలను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పెందుర్తి సుదర్శన్ రావు, సవలం రాజేంద్ర ప్రసాద్, కోట్ల బాలయ్య, ముత్యాల రాంబాబు, కోట్ల మోహన్ రెడ్డి, నాల్లారపు సత్యనారాయణ, కుందూరు పావని, బొర్రా నరేష్ కుమార్, ముత్యాల జలబాబు, పెట్టా వెంకన్న, పెట్టా. నాగేంద్ర బాబు, తదితరులు పాల్గొన్నారు. పైన తెలిపిన కమిటీ ఈరోజు నుండి 10 :01: 2025 వరకు అమలులోకి ఉంటుందనీ పేర్కొన్నారు.

## వరదల వల్ల పాడైపోయిన రోడ్లు, విద్యుత్ లైన్లు సమస్యలను పరిష్కరించాలి

ప్రజాభూమి, వి.ఆర్.పురం.

మండలంలోని రేఖపల్లి ఎంపీడీవో కార్యాలయ సమావేశ మందిరంలో సోమవారం మండల పరిషత్ సమావేశం ఎంపీపీ కారం లక్ష్మి అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశంలో ఎంపీపీ కారం.లక్ష్మి మాట్లాడుతూ వరదల వల్ల రహదారులు పాడై ప్రజలు చాలా ఇబ్బందులు పడుతున్నారని, అధికారుల దృష్టికి తీసుకువెళ్లిన వారు పట్టించుకోవట్లేదని తక్షణమే వరదల వల్ల పాడైపోయిన రహదారులు, విద్యుత్తి లైన్లు సమస్యలను తక్షణమే పూర్తిచేయాలని ప్రజలు ఎలాంటి ఇబ్బందులు కలగకూడదని వారు అన్నారు. వరదల సమస్యలపై మాట్లాడుతున్న సర్పంచ్ పులి సంతోష్ కుమార్ ప్రతి సంవత్సరం వచ్చే వరదలకు అన్నవరంలో లో లెవెల్ బ్రిడ్జి వల్ల ప్రజలు చాలా ఇబ్బందులు గురవుతున్నారని, కొన్ని సంవత్సరాలుగా బస్సు తిరగలేని పరిస్థితి ఏర్పడిందని, ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారని తక్షణమే అధికారులు దృష్టి సాదించి హై లెవెల్ బ్రిడ్జి పూర్తి చేయాలని, శుద్ధగూడెం నుంచి తమ్మాయిపేట





వరకు, రహదారి వెంటనే పూర్తి చేయాలని రహదారి వల్ల వరదలు వచ్చిన కొంత మేరకు ప్రజలకు రేఖపల్లి పునరావాసానికి రావడానికి అవకాశం ఉంటుందని, ఆర్ అండ్ ఆర్ సర్వే అయిపోయి మృతి చెందిన వారి నామిని ఉన్న వాళ్లకు ప్యాకేజ్ ఇవ్వాలని, కుందులూరు నుంచి తులసిపాక వరకు రహదారి వేయాలని, విద్యుత్తు లైన్ కూడా వేయాలని అధికారులను డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో జడ్పిటిసి వాళ్ల రంగారెడ్డి, సర్పంచులు పూనెం సరోజినీ, వేట్టి. లక్ష్మి, సవలం. మారయ్య, సోడి. నరసమ్మ, ఎంపీటీసీ బంధం విజయలక్ష్మి, రాజపేట ఎంపీటీ సీ, తాసిల్దార్ సరస్వతి, ఎంపీడీవో శశిభూషణ్ రావు, సెక్రటరీలు, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## వైకుంఠ ఏకాదశి సందర్భంగా స్నానాల గట్టు శుభ్రం చెపించిన సర్పంచ్

ప్రజాభూమి, వి.ఆర్.పురం



మండ లంలోని శ్రీరామగిరి పంచా యతీలో గల శ్రీరామగిరి గ్రామంలోని రెండో భద్రాద్రిగా పేరుగాంచిన శ్రీరాముని ముఖ దర్శనం తొమ్మిదవ తేదీన జరిగే ముక్కోటి ఏకాదశి సందర్భంగా సోమవారం ఆలయ ప్రాంగణం, స్థానాలు గట్టు వెళ్లే మెట్లు చుట్టుపక్కల పొదలను స్థానిక సర్పంచ్ పులి సంతోష్ కుమార్ సుబ్రంచేపించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ ముక్కోటి ఏకాదశి రోజున ప్రజలు అధిక సంఖ్యలో దర్శనానికి వస్తారని, వారికి ఎలాంటి అసౌకర్యం కలగకుండా ముందు జాగ్రత్త చర్యగా ఈ పనులు ప్రారంభించామని, గుడి ఇరుపక్కల స్నానాలు గట్టు మెట్లు పేరుకు పోయిన మట్టిని తొలగిస్తూ భక్తులు స్నానాలు ఆచరించి దర్శించుకోవడానికి అనుకూలంగా ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు పంకు సత్తిబాబు, కె. సత్యనారాయణ, శాఖ కార్యదర్శి ఆత్మకూర్. కాంతారావు, నాగేశ్వరరావు, కార్యకర్తలు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



## సబ్ జైలును సందర్శించిన న్యాయమూర్తి

ప్రజా భూమి భీమవరం



ఉమ్మడి జిల్లాల న్యాయ సెవాధికార సంస్థ ఆదేశాల మేరకు నర్సాపురం 10వ అధనపు జిల్లా న్యాయ మూర్తి పి. విజయ దుర్గ సోమవారం సాయంత్రం నర్సాపురం ఉప కారాగారాన్ని సందర్శించారు. జైల్ ముద్దాయిలకు సంభందిత పోలీస్ వారి నుండి తదుపరి వాయిదాలు తెలుస్తున్నది లేనిదీ, , ఉచిత న్యాయ సలహాదారు లు పనితీరును, ప్రిజన్ లీగల్ ఎయిడ్ క్లినిక్ సభ్యుల పనితీరును సబ్ జైల్ అధికారిని అడిగి తెలుసుకున్నారు. నిందితుల కేసు వివరాలు, వారికి అందిస్తున్న ఆహార పదార్థాలు, మంచినీటి సౌకర్యాలు, అనారోగ్యంగా ఉన్న వారికి అందించే వైద్య సదుపాయాలు తదితర విషయాలను ముద్దాయిలకు అడిగి తెలుసుకున్నారు. ఉచిత న్యాయ సలహాదారులు జైల్ ముద్దాయిలకు అందించే న్యాయ సహాయం పై ఆరా తీశారు. జైల్ ప్రాంగణంలో ఉన్న ఉచిత న్యాయ సహాయ కేంద్రాన్ని అవసరమైన వారు ఉపయోగించుకోవాలని తెలిపారు. వంటశాల, స్టోర్ రూంను, తనిఖీ చేశారు. ఉప కారాగారం పర్యవేక్షణాధికారి టి.అప్పారావు, జైల్ సిబ్బంది, లీగల్ ఎయిడ్ కౌన్సిల్స్ వెంకటేశ్వరరావు, కె.చిట్టి పద్మజ జైల్ సిబ్బంది పాల్గొన్నారు.



## ఆటో యూనియన్ చేయూత

ప్రజాభూమి ,వేలేరుపాడు

ఫ్రెండ్స్ ఆటో యూనియన్ సభ్యుడు అర్జ దావీదు మరణించడం తో , సోమవారం జిల్లా నాయకులు మడివి దుర్గారావు సిపిఎం మండల నాయకులు ధర్ముల రమేష్ యూనియన్ ప్రెసిడెంట్ కురిమెల్ల శ్రీను ప్రసాద్ రమేష్ , సూరి యూనియన్ సభ్యులు పాల్గని శ్రద్ధాంజలి ప్రకటించడం జరి గింది . అలాగే యూనియన్ సభ్యుడు అర్జా దావీదు కుటుంబానికి ఆర్థిక సహాయంగా 5000 వేల రూపాయలు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలోబీరం అంజి, కమ్మసిచ్చు రమేష్, మజ్జి శ్రీను, కేదాసి లక్ష్మణ్, మధు తదితర 50 మంది ఆటో యూనియన్ సభ్యులు పాల్గొన్నారు.

## ఎయిడ్స్ పైన అప్రమత్తత కలిగి ఉందాం
## రిటైర్డ్ ఉపాధ్యాయుడు ఏరువ వెంకట్రాంరెడ్డి

ప్రజా భూమి మార్కాపురం



మార్కాపురం అజల్స్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో అజల్స్ సంజీవిని ఆరోగ్య కార్యక్రమంలో భాగంగా ఈరోజు ఉదయం 9 గంటలకి పెద్దారవీడు మండలం ఏనుగులు దిన్నేపాడు లోని సోషల్ వెల్ఫేర్ హాస్టల్ నందు విద్యార్థులకు అవగాహన కార్యక్రమము, SA రైటింగ్, క్విజ్ ప్రోగ్రాం, ప్రైజ్ డిస్ట్రిబ్యూషన్ మరియు రీడింగ్ మెటీరియల్ పంపిణీ కార్యక్రమాలు చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో ముందుగా రిటైర్డ్ హెడ్మాస్టర్ ఏరువ వెంకట్రామిరెడ్డి ఎయిడ్స్ యొక్క పూర్తి సమాచారాన్ని విద్యార్థులకు వివరించటం జరిగింది, అనంతరం SA రైటింగ్ నిర్వహించి మరియు పిల్లలకు మరింత అవగాహన కలిగించే విధంగా క్విజ్ ప్రోగ్రాం నిర్వహించి గెలుపొందిన వారికి ప్రైస్ డిస్ట్రిబ్యూషన్ చేయడం జరిగింది అలాగే రీడింగ్ మెటీరియల్ కూడా పంపిణీ చేయడం జరిగిందిఈ యొక్క కార్యక్రమానికి ఆది మూలపు కొండల రావు గజ్జలకొండ మరియు పేరు చెప్పనటువంటి మరికొందరు దాతలు ఆర్థిక సహాయం చేయడం జరిగింది ఈ యొక్క కార్యక్రమంలో అజల్స్ సిబ్బందితో పాటు హాస్టల్ సిబ్బంది వందమంది విద్యార్థులు పాల్గొనడం జరిగింది

## తల్లికి వందనం అంటూపంగనామాలు
### కూటమి సర్కార్ పై వైసీపీ మైనార్టీ నేత సయ్యద్ గౌస్ మోహిద్దీన్ వెల్లడి

ప్రజాభూమి మార్కాపురం



మార్కాపురం తల్లికి వందనం పథకం అప్పుడు ఇప్పుడు అమలు చేస్తామంటూ ఊరిస్తూ కూటమి సర్కార్ ప్రజలకు పంగనామాలు పెట్టేందుకు సిద్ధమవుతోందని వైసిపి మైనార్టీ రాష్ట్ర కార్యదర్శి సయ్యద్ గౌస్ మోహిద్దీన్ విమర్శించారు. వైయస్ జగన్ కంటే మెరుగైన పథకాలు తీసుకొస్తామని ఎన్నికలకు ముందు హామీ ఇచ్చినా కూటమి అధికారంలోకి వచ్చాక చేతులెత్తేసి ప్రజలను మోసం చేస్తోందని విమర్శించారు. జగన్ కంటే మెరుగైన సంక్షేమం అందిస్తారని ఆశించిన ప్రజలు కూటమికి ఓటేశారని ఆయన తెలిపారు. కానీ సంక్షేమం అంటే వైసిపి ప్రభుత్వంతోనే సాధ్యమని తాజాగా స్పష్టమవుతోందని ఆయన వెల్లడించారు. మోసం చేసిన కూటమి సర్కార్ కు ప్రజలే తగిన బుద్ధి చెప్తారని ఆయన హెచ్చరించారు. ఇప్పటికైనా కూటమి ప్రభుత్వం తల్లికి వందనం ఎప్పుడు అమలు చేస్తారో కుటుంబంలో ఎంతమందికి అమలు చేస్తారో స్పష్టత ఇవ్వాలని తెలిపారు.

## సమాజ సేవలో అవోపా
### - ఆర్యవైశ్య అఫీషియల్స్ అండ్ ప్రొఫెషనల్స్ అసోసియేషన్

ప్రజాభూమి మార్కాపురం



మార్కాపురం శాఖ ఆధ్వర్యంలో పేదలకు దుప్పట్ల పంపిణీ కార్యక్రమం రాచపూడి పుల్లయ్య ట్రస్ట్ భవనం నందు చేయడం జరిగింది. ఆర్యవైశ్య పేదలకే కాకుండా దేవాలయాల వద్ద ఉండే బీదలకు కూడా దుప్పట్లు ఇవ్వడం జరిగింది. 50 మందికి పైగా బీదలకు దుప్పట్ల పంపిణీ చేయడం జరిగిందని తెలియజేశారు. అదేవిధంగా ప్రతి సంవత్సరము సమాజ సేవ కార్యక్రమాలకు దాదాపు రెండు లక్షల రూపాయలు ఖర్చు పెట్టడం జరుగుతుందని అధ్యక్షులు చీదెళ్ల లక్ష్మణరావు తెలియజేశారు. అవోపా సభ్యుల సహకారంతో అనేక కార్యక్రమాలు చేస్తున్నామని సెక్రటరీ గుడిపాటి వెంకట సుబ్రహ్మణ్యం తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వ అధ్యక్షులు సూరే వెంకటేశ్వరరావు.ఆర్గనైజింగ్ సెక్రటరీ సి హెచ్ వి సుబ్బారావు మరియు కార్యవర్గ సభ్యులు రామకృష్ణ, రామ సుబ్బారావు. చలమయ్య .రఘువీరా .సుబ్రహ్మణ్యం. లక్ష్మీనారాయణ,శ్రీనివాసులు, శేషఫణి సభ్యులు పాల్గొని కార్యక్రమమును విజయవంతం చేసిరి.

## రాష్ట్ర ఆర్టిఐ విభాగం అడ్వైజర్ గతిప్పన బోయిన నియామకం

ప్రజాభూమి మార్కాపురం



మార్కాపురం ప్రజా సంకల్ప వేదిక రాష్ట్ర ఆర్టిఐ విభాగం అడ్వైజర్ గా తిప్పన బోయిన. మల్లికార్జున ప్రజా సంకల్ప వేదిక గుంటూరు జిల్లా పరిషత్ కార్యాలయంలో కార్యక్రమం పరిధిలో ఆర్టిఐ విభాగం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆర్టిఐ అడ్వైజర్ గా మార్కాపురం టౌన్ లోని శివాజీ నగర్ నాలుగో లైన్ లో నివసిస్తున్న తిప్పన బోయిన మల్లికార్జున ను నియమించినట్లు ప్రజా సంకల్ప వేదిక రాష్ట్ర అధ్యక్షులు మదిరే రంగ సాయి రెడ్డి అడ్వకేట్ ప్రకటించారు సోమవారం మదిరే రంగసాయి రెడ్డి మీడియాకు విడుదల చేసిన ఒక లేఖలో రాష్ట్ర కమిటీ లో పలు కీలక పదవులు ప్రచురించారు ఇందులో భాగం గా రాష్ట్ర ఆర్టిఐ విభాగం లో రాష్ట్ర ఆర్టిఐ అడ్వైజర్ గా ప్రకటించారు ఈ క్రమంలో తిప్పన బోయిన మల్లికార్జునను నియమించినట్లు తెలిపినారు రాష్ట్ర పరిధిలో జరుగుతున్న అవినీతి కార్య కలాపాలపై మరియు అవినీతికి పాల్పడుతున్న అధికారులపై ప్రత్యేక నిఘాను ఏర్పాటు చేస్తామన్నారు రాష్ట్ర ఆర్టిఐ అడ్వైజర్ గా నియమితులైన తిప్పన.బోయినమల్లికార్జున.మాట్లాడుతూ ఇంతటి బాధ్యతను తనపై నమ్మకముతో అప్పగించి రాష్ట్ర అధ్యక్షులు మదిరే రంగ సాయి రెడ్డి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు రాష్ట్ర పరిధిలో.అవినీతినినిర్మూలించేందుకు శాయశక్తుల కృషి చేస్తానని పేర్కొన్నారు తన నియామకానికి సహకరించిన ప్రతి ప్రజా సంకల్ప వేదిక సభ్యులందరికీ మనస్ఫూర్తిగా ధన్యవాదాలు తెలిపారు

## డివైఎఫ్ఐ క్యాలెండర్ ఆవిష్కరించిన ఎస్సార్ఐటీ కరస్పాండెంట్

ప్రజాభూమి, ప్రొద్దుటూరు



భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య డివైఎఫ్ఐ కడప జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ముద్రించిన 2025 నూతన సంవత్సర క్యాలెండర్ ను ప్రొద్దుటూరులో ఎస్ ఆర్ ఐ టి కరస్పాండెంట్ వీర కళ్యాణ్ రెడ్డి సోమవారం మండలంలోని లింగాపురం గ్రామంలో వున్న ఎస్సారైటీ కాలేజీలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డివైఎఫ్ఐ యువజన సంఘం వారు యువతను చైతన్య పరిచే విధంగా ప్రతి ఏడాది క్యాలండర్ రూపంలో తీసుకురావడం వారిని అభినందించదగ్గ విషయం అన్నారు. ఇలాగే నిత్య నూతనంగా యువకుల సమస్యల పై స్పందిస్తూ వారి సమస్యల కోసం పోరాడుతూ పరిష్కార దిశగా నూతన సంవత్సరంలో ముందుకు సాగాలని కోరుకుంటున్నాను అన్నారు. డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి వీరణాల శివకుమార్ మాట్లాడుతూ పోరాటాలే కాకుండా సేవా కార్యక్రమాలు, రక్తదాన శిబిరాలు వంటివి నిర్వహిస్తూ యువతను చైతన్య పరుస్తూ కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. ప్రతి ఏడాది డివైఎఫ్ఐ కడప జిల్లా కమిటీ ఆధ్వర్యంలో క్యాలండర్ ను తీసుకువస్తు యువతకు చేరువ అవుతుంది అన్నారు.రాష్ట్రం లోని కూటమి ప్రభుత్వం యువతకు ఇచ్చిన హామీలను అమలు పరిచే విధంగా చర్యలు చేపట్టాలని కోరుతున్నాం అన్నారు. లేకుంటే నూతన సంవత్సరం ఉద్యమ సంవత్సరంగా మార్చాల్సి వస్తుంది అన్నారు. కార్యక్రమంలో డివైఎఫ్ఐ పట్టణ కార్యదర్శి విశ్వనాథ్, నాయకులు చంటి పాల్గొన్నారు.

## రాష్ట్ర మీడియా విభాగం సంయుక్త కార్యదర్శి గా కల్లూరి వెంకటేశ్వర్లు నియామకం

ప్రజాభూమి మార్కాపురం



మార్కాపురం పట్టణానికి చెందిన సామాజిక సేవ కార్యకర్త కల్లూరి వెంకటేశ్వర్లుకు రాష్ట్ర నూతనకార్యవర్గ ప్రమాణ స్వీకార కార్యక్రమం ప్రజా సంకల్ప వేదిక రాష్ట్ర అధ్యక్షులు మధిరె రంగసాయిరెడ్డి కమిటీ సభ్యులకునియామక పత్రాలు అందజేత .రాష్ట్ర మీడియా మరియు జర్నలిజం విభాగాలకు రాష్ట్ర సంయుక్త కార్యదర్శి కల్లూరి వెంకటేశ్వర్లు ను నియమిస్తూ ప్రజా సంకల్పవేదిక రాష్ట్ర అధ్యక్షుడు మదిరే రంగసాయిరెడ్డి నియామక ఉత్తర్వులను అందజేశారు. ఆదివారం గుంటూరులోని జిల్లా పరిషత్ కార్యాలయం కౌన్సిల్ హాలులో జరిగిన ప్రజా సంకల్ప వేదిక రాష్ట్ర నూతన కార్యవర్గ సభ్యుల ప్రమాణ స్వీకార మహోత్సవ సందర్భంగా నూతన కమిటీని రాష్ట్ర అధ్యక్షులు మధిరె రంగసాయిరెడ్డి అధ్యక్షతన రాష్ట్రంలోని 8 విభాగాల్లో రాష్ట్ర అధ్యక్షులు , కార్యవర్గ సభ్యులను నియమించారు. ఈ సందర్భంగా మీడియా జర్నలిజం విభాగానికి సంబంధించి సంయుక్త కార్యదర్శిగా కల్లూరి వెంకటేశ్వర్లు ను నియమిస్తూ నియామక పత్రాలను ఆయన అందజేశారు. ఈ ప్రజా సంకల్ప వేదికలోని ప్రజా చైతన్య విభాగం, ప్రజా సమస్యల పరిష్కార విభాగం,మానవహక్కుల పరిరక్షణ విభాగం, అవినీతి నిరోధక విభాగం, సమాచార హక్కు చట్టం, మహిళల విభాగం, న్యాయవిభాగం,ఏడు విభాగాలకు మీడియా విభాగం రక్షణ కవచం లాగా ఉండాలని సూచించారు. అలాగే ఆయా శాఖలకు సంబంధించి కార్యవర్గ సభ్యులను నియమించి పత్రాలను అందజేశారు . వీరి పదవి కాలం రెండు సంవత్సరాల పాటు కొనసాగ ుతుందని ఆయన ధ్రువీకరించారు. ప్రజా సంకల్ప వేదిక ఆర్గనైజేషన్ 205/2021 న రిజిస్ట్రేషన్ కాబడిందని, అలాగే నీతి ఆయోగ్ లో నమోదు కాబడిందని తెలిపారు. ప్రజాసేవే లక్ష్యంగా ప్రజాసంకల్ప వేదిక అందులోని విభాగాలు ఆయా ప్రాంతాలలో పనిచేస్తాయని సూచించారు. అనంతరం కార్య వర్గ కమిటీ సభ్యులకు, నియోజకవర్గ సభ్యులకు నియామక ఉత్తర్వులనుఆయనసభాముఖంగా అందజేశారు. నూతన కార్యవర్గ సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రజాసంకల్ప వేదిక ఆశయాలతో అనుకున్న లక్ష్యాన్ని సాధించి చరిత్ర సృష్టించడానికి ప్రజల్లోకి దూసుకుపోతున్న ప్రజా సంకల్ప వేదిక వ్యవస్థాపక అధ్యక్షులు హైకోర్టు సీనియర్ అడ్వకేట్ మదిరే రంగ సాయి రెడ్డి కి నూతన కార్యవర్గ సభ్యులు సభాముఖంగా ధన్యవాదాలు తెలిపారు.

## కూటమి పాలనలో గ్రామాల్లో బెల్ట్ షాపులు, విచ్చలవిడిగా జూదం మట్కా
### - వైసీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి రాచమల్లు శివప్రసాద్ రెడ్డి

ప్రజాభూమి, ప్రొద్దుటూరు:



కూటమి పాలనలో ప్రొద్దుటూరు నియోజకవర్గంలో గ్రామాల్లో బెల్ట్ షాపులు, విచ్చలవిడిగా జూదం మట్కా అక్రమ చౌక బియ్యం రవాణా జరుగుతున్నాయని వైసీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి, మాజీ ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి విమర్శించారు. సోమవారం ఆయన నివాసంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎన్నికలకు ముందు అసాంఘిక కార్యక్రమాలు నిర్మూలిస్తానని తెలిపిన ఎమ్మెల్యే వరదరాజులరెడ్డి ఈ 6 నెలల కాలంలో అధికార పార్టీ కి చెందిన వారే అసాంఘిక కార్యక్రమాలు నిర్వహిస్తుంటే వాటికి రాజకీయ ప్రయోజనాల కోసమే వత్తాసు పలుకుతున్నారని వివరించారు. తమ పార్టీ నుండి అధికార పార్టీ లో చేరిన కౌన్సిలర్ అనుచరులు మట్కా నిర్వహిస్తున్నారని, తమ పార్టీ నుండి అధికార పార్టీకి మారిన కౌన్సిలర్ పై మట్కా విషయంలో కేసు నమోదైందని, ప్రొద్దుటూరు లో దాదాపు 100 నుండి 150 మంది మట్కా బీటర్లు, సుమారు 40 మంది పట్టీలు తీసికొనే వారు, 8 కంపెనీలు వున్నాయని స్పష్టం చేశారు. ఆదే విధంగా తమ పార్టీ నుండే వెళ్లిన ఒక మహిళా కౌన్సిలర్ భర్త స్వయంగా అక్రమ చౌక బియ్యం రవాణా నిర్వహిస్తున్నారని తెలిపారు. తాము అధికారంలో వున్న సమయంలో ప్రభుత్వమే మద్యం విక్రయాలు జరిపి బెల్ట్ షాపులను నిర్మూలిస్తే ప్రస్తుతం ప్రవేటు మద్యం దుకాణాలను ఏర్పాటు చేయడంతో పాటు పాడి పంటలకు నెలవైన గ్రామాలను బ్రాందీ లకు కుటీర పరిశ్రమ గా మార్చారని వివరించారు. ప్రస్తుతం ప్రొద్దుటూరు లో గోవా మద్యాన్ని మిలటరీ మద్యంగా విక్రయిస్తున్నారని తెలిపారు. జూదం ఎమ్మెల్యే గా వరదరాజులరెడ్డి గెలిచిన వెంటనే చౌటపల్లి లో నిర్వహిస్తే గత ఎస్పీ హర్షవర్ధన్ నిలువరించారని, ప్రస్తుత ఇంచార్జ్ ఎస్పీ ని శనివారం జార్జ్ క్లబ్ లో కూడా జూదం నిర్వహించేందుకు అనుమతి కోసం కలిసే యత్నం చేశారన్నారు. ప్రొద్దుటూరు లో మట్కా ను డీఎస్పీ అరికట్టాలని కోరారు. కొత్తగా ప్రొద్దుటూరు నుండి గోవా లో క్యాసినో కోసం టిడిపి నాయకులు ప్రజలను పంపుతున్నారని తెలిపారు. ప్రజలు ఇకనైనా వాస్తవాలు గుర్తించాలని తెలిపారు. ఎన్నికలకు ముందు ప్రస్తుత ఎమ్మెల్యే నంద్యాల వరదరాజులరెడ్డి గత వైసీపీ పాలనలో, తాను ఎమ్మెల్యే గా అసాంఘిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నానని, ఇసుక అక్రమ రవాణా కు పాల్పడుతున్నానని అసత్య ఆరోపణలు చేశారని, చివరకు తాను పేదల కోసం రాచమల్లు వారి రాజన్న భోజనం ప్రారంభిస్తే అక్కడ తాను అసాంఘిక కార్యక్రమాల ద్వారా సంపాదించిన సొమ్ము తోనే పేదలకు భోజనం అందించానని మాట్లాడారని గుర్తు చేశారు. కనీసం తాను, తన కుటుంబం ఆ సొమ్ము తో జీవిస్తున్నామని చెప్పక పోవడం సంతోషకరమని తెలిపారు. తాను అసాంఘిక కార్యక్రమాలు నిర్వహించలేదని తల్లిదండ్రులు, శివపార్వతుల పై ప్రమాణం చేసిన వారి అసత్యాలు మాన లేదన్నారు. తాను అధికార పార్టీ ఎమ్మెల్యే గా వున్న సమయంలో ఇదే తీరు ప్రస్తుతం మాజీ ఎమ్మెల్యే అయి తమ పార్టీ అధికారం కోల్పోయిన కూడా అదే తీరు అన్నారు. తనపై అసత్య ఆరోపణలను ప్రవీణ్ ప్రారంభిస్తే వాటిని ప్రస్తుత ఎమ్మెల్యే నంద్యాల వరదరాజులరెడ్డి కొనసాగించారని విమర్శించారు. నాడు ఎమ్మెల్యే వరద తాను ఎమ్మెల్యేగా గెలిచి, తమ పార్టీ అధికారంలోకి వస్తే ప్రొద్దుటూరు ను శాంతియుతంగా మారుస్తానని, అసాంఘిక కార్యక్రమాలపై ఉక్కు పాదం మోపుతానని తెలిపారని గుర్తు చేశారు. గతంలో తనను ప్రశ్నించిన విధంగానే ప్రస్తుతం కూడా ప్రవీణ్ ప్రశ్నించగలిగితే 2029లో అభ్యర్థి అయితే ప్రజా విశ్వాసం చూరగొన వచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ శేఖర్ యాదవ్, మున్సిపల్ చైర్మన్ భీమునిపల్లె లక్ష్మీదేవి, కౌన్సిలర్లు వరికూటి ఓబుళరెడ్డి, గుర్రం లావణ్య, మన్నె సత్యం, గరిశపాటి లక్ష్మీదేవి, నాగేంద్ర, పాతకోట మునివంశీధర్ రెడ్డి, భూమిరెడ్డి వంశీధర్ రెడ్డి, నాయకులు భీమునిపల్లె నాగరాజు, గంజికుంట ఆంజనేయులు, పద్మ తదితరులు పాల్గొన్నారు.

## ప్రోటోకాల్ పాటించని అధికారులు -జాబ్ మేళా ప్రభుత్వముదా... లేక పార్టీదా
### ప్రోటోకాల్ పాటించని అధికారులపై చర్యలు తీసుకోవాలి
### మున్సిపాలిటీ చైర్మన్

ప్రజాభూమి, పులివెందుల



ప్రభుత్వం ఆధ్వర్యం లో జరుగుతున్న జాబ్ మేళా నో లేక తెలుగు దేశం పార్టీ ఆధ్వర్యంలో జరుగు తున్న జాబ్ మేళానా అనే ప్రశ్నకు అధికారులు సమాధానం చెప్పాలి అని మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్ మండిపడ్డారు. ఈ సందర్భంగా సోమ వారం విలేకరులతో మాట్లాడుతూ నియోజకవర్గా నికి సంబంధించిన ప్రజా ప్రతినిధులు మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి , ఎంపి వైయస్ అవినాష్ రెడ్డి ఫోటోలు లేకుండా టీడీపీ నాయకుల ఫోటోలతో జాబ్ మేళా ఎలా నిర్వహిం చారు అని ఆయన ప్రశ్నించారు. అవార్డుకు సంబంధించి కౌన్సిలర్ కు గాని, మున్సిపల్ ప్రథమ పౌరుడు అయిన ఛైర్మన్ ను గాని ఆహ్వానించక పోవడం దేనికి నిదర్శనం అన్నారు. ప్రజాస్వామ్య పాలన లో ఉన్నామా లేక నియంతృత్వ పాలన లో ఉన్నామా అర్థం కావడం లేదన్నారు.గతం లో ప్రతి ప్రారంభోత్సవ శిలా ఫలకాలు పైన ప్రోటోకాల్ కచ్చితంగా పాటించమని సాక్షాత్ ఎంపి అవినాష్ రెడ్డి అధికారులకు చెప్పేవారు అన్నారు. కనీసం ప్రోటోకాల్ పాటించని , నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరించే అధికారులపై ఉన్నత స్థాయి అధి కారులకు ఫిర్యాదు చేస్తాం అన్నారు.వారు పట్టించు కోకపోతే కోర్టు లకు వెళ్లి తేల్చుకుంటాం అని ఆయన అన్నారు. ఇలాంటి అధికారులు ఉన్నంత వరకు ప్రోటోకాల్ అనే పదానికి అర్థం లేకుండా పోతుందన్నారు.

## క్రీడలతో మానసిక ఒత్తిడిని అధిగమించవచ్చు
### - ఎస్సై తిరుపాల్ నాయక్



ప్రజాభూమి, వేంపల్లె

క్రీడలతో మానసిక ఒత్తిడిని అధిగమించవచ్చని వేంపల్లె ఎస్సై తిరుపాల్ నాయక్ పేర్కొన్నారు. ముందస్తు సంక్రాంతి సంబరాల్లో భాగంగా సోమవారం స్థానిక గాజులపేటలో క్రికెట్ టోర్నమెంట్ ని ఆయన ప్రారంభించారు. ఫైనల్లో గెలుపొందిన జట్టుకు గాజులపేట పెద్దల సమక్షంలో ప్రైజ్ మనీ, కప్ ను అందజేయనున్నారు. ఈ కార్యక్రమంలో కోనేటి నారాయణ, పోలేపల్లి జయరాములు, పోలేపల్లి వెంకటరమణ, పోలేపల్లి గణేష్, కోనేటి గంగయ్య, గోసల పెద్ద రమణయ్య, జట్ల లీడర్లు పసుపులేటి అంజీ, పోలేపల్లి రాజు, పసుపులేటి బాబు తదితరులు పాల్గొన్నారు.

## నేడు, రేపు, 10వ తేదీ విద్యుత్ ఛార్జీల పెంపు పై ప్రజాభిప్రాయ సేకరణ

ప్రజా భూమి ప్రొద్దుటూరు

నేడు, రేపు, 10వ తేదీ విద్యుత్ ఛార్జీల పెంపు పై ప్రజాభిప్రాయ సేకరణ వుంటుందని ప్రొద్దుటూరు విద్యుత్ అర్బన్ డిఈ శ్రీనివాసులరెడ్డి ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ ఆర్థిక సంవత్సరం (2025-26) కు సంబంధించి ప్రతిపాదించిన వార్షిక ఆదాయం, అవసరాలు, విద్యుత్ ఛార్జిలపై ఈనెల 7,8 తేదీలలో ఏపీ ఈఆర్సీ ఉన్నతాధికారులు విజయవాడ నుండి విచ్చేయనున్నారని, ప్రజలు ఉదయం 10.30 గంటల నుండి 01.00 వరకు భౌతికంగాను మరియు మధ్యాహ్నం 02-00 గంటల నుండి 04.30 గంటల వరకు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా, 10వ తేదీన కర్నూలు నుండి వచ్చే ఉన్నతాధికారులకు ఉదయం 10.30 గంటల నుండి 01.00 లకు భౌతికంగాను మరియు మధ్యాహ్నం 02.00 గంటల నుండి 04.30 వరకు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా హాజరై అభిప్రాయాలు మరియు అభ్యంతరాలు తెలపాలని కోరారు.

## కురుబ కార్పొరేషన్ డైరెక్టర్ గా పరిమళ బాధ్యతల స్వీకరణ

ప్రజాభూమి, హిందూపురం టౌన్



రాష్ట్ర కురుబ వెల్ఫేర్ డెవలప్ మెంట్ అండ్ ఫైనాన్షియల్ కార్పొరేషన్ డైరెక్టర్ గా హిందూపురం పట్టణానికి చెందిన మాజీ కౌన్సిలర్ కురుబ పరిమళ వెంకటేష్ సోమవారం బాధ్యతలు స్వీకరించారు. విజయవాడ బీసీ కార్పొరేషన్ భవన్ లో డైరెక్టర్ల ప్రమాణ స్వీకారం జరిగింది. ప్రమాణ స్వీకారం అనంతరం కురుబ కార్పొరేషన్ చైర్మన్ దేవేంద్రప్ప ఆధ్వర్యంలో డైరెక్టర్లు బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా పరిమళ వెంకటేష్ మాట్లాడుతూ, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలో రాష్ట్రం ఎంతో పురోభివృద్ధి చెందుతుందన్నారు. కార్పొరేషన్ దృష్టికి వచ్చిన సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని ఆమె తెలిపారు. తనను సంఘం డైరెక్టర్ గా నియమించిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్, హిందూపురం ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ తదితరులకు పరిమళ కృతజ్ఞతలు తెలిపారు.

## వాసవి విజన్ క్లబ్ ఆవిర్భావ దినోత్సవం కార్యక్రమం

ప్రజాభూమి మార్కాపురం



మార్కాపురం వాసవి విజన్ క్లబ్ ఆవిర్భావ దినోత్సవము సందర్భముగా రాచపూడి పుల్లయ్య ధర్మసత్రము నందు వ్యవస్థాపక అధ్యక్షులు వెలుగూరి వెంకటేశ్వర్లు గారు కేక్ కట్ చేయడమైనది,పాత ప్రెసిడెంట్: చినమనగొండ శివకుమార్ కొత్త ప్రెసిడెంట్ లింగం పూర్ణచంద్రరావునకు కాలరు,బ్యానరు పలువురు వాసవి నాయకుల సమక్షములో ఇవ్వడము జరిగినది, కార్యక్రమంలో 2025వ సంవత్సరమునకు సంభంధించిన క్లబ్ క్యాలెండర్ ను ఆవిష్కరించడ మైనది, కార్యక్రమమునకు గవర్నర్: గంగిశెట్టి కిరణ్ కుమార్, ఐ.ఇ.సి ఆఫీసర్స్: దేసు వెంకట ప్రసాదరావు, సూరే ఉమాదేవి, ఇంటర్నేషనల్ ప్రోగ్రాం కోఆర్డినేటర్: గోల్ల వాసుదేవరావు, మాజీ రీజియన్ చైర్ పర్సన్: పోలేపల్లి వెంకట లక్ష్మీనారాయణ, ప్రెసిడెంట్: లింగం పూర్ణచంద్రరావు, సెక్రటరి: మోట పోతుల శివకుమార్, ట్రెజరర్: ధారా వెంకట సుబ్బారావు, రీజియన్ చైర్ పర్సన్: నారాయణం వెంకటేశ్వర్లు, మాజీ అధ్యక్షులు: చనమనగొండ శివకుమార్, గుర్రం రామారావు, వనితా క్లబ్ ప్రెసిడెంట్: పడుచూరి ధనలక్ష్మి, పువ్వాడ మల్లికార్జునరావు, పలువురు వాసవియన్లు హాజరు కావడము జరిగినది.

ప్రజాభూమి


## తల్లిదండ్రుల ఆకాంక్షలు నెరవేర్చండి

ప్రజాభూమి పోరుమామిళ్ల:




విద్యార్థులు చక్కగా చదివి విద్యలో రాణించి తల్లిదండ్రుల ఆకాంక్షలు నెరవేర్చాలని రాష్ట్రపతి అవార్డు గ్రహీత దాదాపీర్, హెచ్ఎం రవీంద్రబాబు పిలుపునిచ్చారు. సోమవారం కాశి నాయన మండలం లోని రెడ్డికొట్టాల ప్రాథమికోన్నత పాఠశాలలో పేరెంట్స్ కమిటీ చైర్మన్ జల్లి రవికుమార్, వైస్ చైర్మన్ బేగంల ఆధ్వర్యంలో చదువులో ప్రతిభ చూపిన విద్యార్థుల అభినందన కార్యక్రమం నిర్వహించారు. ఇటీవల మండల స్థాయిలో, జిల్లా స్థాయిలో జరిగిన సైన్స్ వైజ్ఞానిక ప్రదర్శనలో రేష్మ బి, అభినిష ప్రతిభ కనబరిచారు. అలాగే చదువులో రాణిస్తున్నవహీద, రసిదాబీ, నికితలకు ప్రోత్సాహక బహుమతులు అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చదువులో రాణించి తల్లిదండ్రుల ఆకాంక్షలను విద్యార్థులు నెరవేర్చాలన్నారు. చదువుపై మక్కువ పెంచుకొని ఇష్టపడి చదివి పరీక్షలలో మంచి మార్కులు సాధించి పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలన్నారు. ప్రతిరోజు సాయంత్రం పూట స్టడీ క్లాసులు నిర్వహించి విద్యార్థుల చదివిస్తామన్నారు. ఈ స్టడీ క్లాసులలో విద్యార్థుల సందేహాలను నివృత్తి చేయడంతో పాటు చక్కని చేతిరాతపై శిక్షణను ఇస్తామన్నారు. వైస్ చైర్మన్ సుహానా బేగం మాట్లాడుతూ రెడ్డి కొట్టాల ప్రాథమిక ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయులు చక్కగా బోధిస్తున్నారని ప్రశంసించారు. పలువురు విద్యార్థులచే ఆమె పాఠాలు చదివించి, ప్రశ్నలను అడిగి సమాధానాలు రాబట్టి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ పాఠశాలలో ఉపాధ్యాయులు చక్కగా చదువు చెబుతున్నందు వలననే తన పిల్లలను ఇక్కడే చేర్పించానన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పరిమళ జ్యోతి, విజయలక్ష్మి, వాకా చంద్రశేఖర్, సురేష్ కుమార్, మహేష్ కుమార్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## 11 న వాలీబాల్ టోర్నమెంట్ పోటీలు

ప్రజాభూమి, పులివెందుల



పులివెందుల పట్టణం లోని వైయస్ఆర్ ఇంటిగ్రేటెడ్ స్పోర్ట్స్ అకాడమీ క్రీడా మైదానంలో నెహ్రూ యువ కేంద్రం మరియు ఎస్ సిఎస్ఆర్ మేనేజింగ్ డైరెక్టర్ చంద్ర శేఖర్ రెడ్డి ల సంయుక్త సహకారంతో స్నేహిత అమృత హస్తం సేవాసమితి ఆధ్వర్యంలో సంక్రాంతి సంబరాలలో భాగంగా నియోజకవర్గ స్థాయిలో వాలీబాల్ టోర్నమెంట్ పోటీలు నిర్వహిస్తున్నట్లు స్నేహిత అమృత హస్తం సేవాసమితి అధ్యక్షులు రాజు ఒక ప్రకటన లో తెలిపారు. గెలుపొందిన టీమ్ కి విన్నర్, రన్నర్ టీమ్ లకు నగదు బహుమ తి, ప్రశంసా పత్రాలతో పాటు మెమెంటోలు అందజే యబడును. కావున పులివెందుల నియోజకవర్గం లోని వాలీబాల్ క్రీడాకారులు టీమ్ ల వారిగా 9966509364 కి సంప్రదించి పేర్లు నమోదు చేసుకోవలసినదిగా ఆయన కోరారు.

## ఉయ్యాలవాడ విగ్రహా ఏర్పాటుకు 20,000 ఆర్థిక సాయం

ప్రజాభూమి, పులివెందుల



పులివెందుల పట్టణంలో రెడ్డి కమ్యూనిటీ డెవల ప్మెంట్ సొసైటీ ఆధ్వర్యంలో త్వరలో ఏర్పాటు చేసే ఉయ్యాలవాడ నరసింహారెడ్డి విగ్రహ ఏర్పాటుకు బూచుపల్లి మధుసూదన్ రెడ్డి ( చిన్న రంగాపురం) తన వంతు ఆర్థిక సహాయాన్ని అందించినట్లు రెడ్డి కమ్యూనిటీ డెవలప్మెంట్ సొసైటీ అధ్యక్షులు యర్రపురెడ్డి సురేంద్ర రెడ్డి పేర్కొన్నారు ఈ సందర్భం గా బూచుపల్లి మధుసూదన్ రెడ్డి కి ఉయ్యాలవాడ నరసింహారెడ్డి జ్ఞాపికను ఆయన అందజేశారు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పులివెందుల లో ఉయ్యాలవాడ విగ్రహానికి ఆర్థిక సహాయాన్ని అందించే రెడ్డి కమ్యూనిటీ దాతలు ముందుకు రావాలని కోరారు. ఇంతవరకు పులివెందులలో ఉయ్యాలవాడ నరసింహారెడ్డి విగ్రహం లేదని ప్రస్తుతం ఆ ఏర్పాట్లలో ఉన్నామన్నారు. త్వరలోనే ఘనంగా ఉయ్యాలవాడ విగ్రహాన్ని ఏర్పాటు చేస్తామని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రెడ్డి కమ్యూనిటీ నాయకులు రాష్ట్ర అధ్యక్షులు యర్రపురెడ్డి సురేంద్ర రెడ్డి రాష్ట్ర ఉపాధ్యక్షులు వెంకట సర్వోత్తమ్ రెడ్డి, రాయలసీమ యూత్ కన్వీనర్ చప్పిడి జగదీశ్వర్ రెడ్డి, రెడ్డి ప్రముఖులు తదితరులు పాల్గొన్నారు.

## ఆర్యవైశ్య కార్పొరేషన్ డైరెక్టర్ ను సన్మానించిన దొంతు సుమన్

ప్రజాభూమి, వేంపల్లె



ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అర్య వైశ్య కార్పొరేషన్ డైరెక్టర్ గా ప్రమాణస్వీకారం చేసిన కె. వెంకట సుబ్బయ్య ను విజయవాడ లో బీజేపీ వాణిజ్య విభాగం జిల్లా అధ్యక్షులు దోంతు సుమన్ ఘనంగా సన్మానిచారు. అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడుతూ గత ప్రభుత్వం ఆర్య వైశ్యులను విస్మరించిందని అన్నారు. ఎన్డీఏ కూటమి ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు కార్పొరేషన్ చేసి మాట నిలబెట్టుకున్నదని అన్నారు. సమాజ సేవ కు మారు పేరు ఆర్య వైశ్యులని అన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి గాలి హరిప్రసాద్, నరేష్ కుమార్, గాడి భాస్కర్, శ్రీనివాసులరెడ్డి, పాల్గొన్నారు.

మాదిరే నియమ నిబంధనలు కల్పించాలని వారు అధికారులను కోరారు.

## సమయపాలన పాటించని సిబ్బందికి మెమోలు జారీ


ప్రజా భూమిముద్దనూరు



స్థానిక మేజర్ పంచాయతీలోని 1%ఢ%2 సచివాలయాలను ఎంపీడీఓ ముకుంద రెడ్డి సోమవారం ఆకస్మిక తనిఖీ చేశారు. హాజరు పట్టీలను పరిశీలించి ఆలస్యంగా హాజరు నమోదుచేసిన సిబ్బందికి మెమో జారిచేయవలసిందిగా కార్యదర్శి నరసింహులును ఆదేశించారు. సమయపాలన పాటించాలని, అందుబాటులో వుంటూ ప్రజలకు కావలసిన పనులు సత్వరమే పూర్తి చెయ్యాలని సూచించారు. అలాగే సచివాలయాల పరిధిలో జరుగుతున్న సచివాలయ సిబ్బంది చేస్తున్న సర్వేలపైన సమీక్ష నిర్వహించడం జరిగింది. త్వరగా పూర్తి చేయాలని అన్నారు.

## పురుగుల మందు సేవించి రైతు మృతి

ప్రజాభూమి ఒంటిమిట్ట:



ఒంటిమిట్ట మండలం గంగ పేరూరు గ్రామానికి చెందిన రైతు గొల్ల సుబ్బారెడ్డి (57) అప్పుల బాధ తట్టుకోలేక ఆదివారం నాడు పురుగుల మందు సేవించాడు కుటుంబ సభ్యులు వెంటనే చికిత్స కొరకు కడప రిమ్స్ కు తలలించి చికిత్స అందించారు హాస్పిటల్ లో చికిత్స పొందుతూ సోమవారం నాడు మృతి చెందినట్లు స్థానిక ఎస్సై శివప్రసాద్ తెలిపారు ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్ఐ తెలిపారు.

## వృద్ధులకు అన్నదానం

ప్రజాభూమి, పులివెందుల(లింగాల)



టిడిపి నాయకుడు దేవిరెడ్డి సంజీవ్ రెడ్డి పుట్టిన రోజు సందర్భంగా ,ఇప్పట్ల గ్రామ సమీపంలోని లీలావతి చారిటబుల్ ట్రస్ట్ వృద్ధాశ్రమంలో సోమ వారం అన్నదాన కార్యక్రమాన్ని టిడిపి నాయకులు నిర్వహించారు. లింగాల గ్రామ సమీపంలో ఉన్న దీన బంధు ఆశ్రమంలో మానసిక వికలాంగులకు అల్పాహారం ఏర్పాటుచేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా టిడిపి నాయకులు దేవి రెడ్డి సంజీవరెడ్డి ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకుంటూ ప్రజాసేవ చేసేందుకు భగవంతుడు ఆశీర్వదించాలని వారు కోరారు.

## దేవాదాయ శాఖను వెంటనే రద్దు చేయాలి విశ్వహిందూ పరిషత్

ప్రజాభూమి పోరుమామిళ్ల:

హిందువులు స్వయంగా నిర్మించుకున్న దేవాలయాలపై ప్రభుత్వ పెత్తనం ఏమిటని హిందూ దేవాలయాలపై ప్రభుత్వ పెత్తనాన్ని ఇక సహించేది లేదని దేవాలయాలను స్వతంత్రంగా నిర్వహించుకోవడానికి దేవాదాయ శాఖను రద్దుచేసి దేవాలయ వ్యవస్థను హిందువులకు వెంటనే అప్పజెప్పాలని విశ్వహిందూ పరిషత్ పోరుమామిళ్ల అధ్యక్ష కార్యదర్శులు ఫణీరావు స్వామి ఉండేలా శ్రీనివాసులురెడ్డి ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు.దేవాలయ వ్యవస్థను కుట్రపూరితంగా ప్రభుత్వాలు స్వాధీనం చేసుకునే హిందూ ధార్మిక వ్యవస్థను నిర్వీర్యం చేశాయని ఆవేదన వ్యక్తం చేశారు అన్నారు. పోరుమామిళ్ల పట్టణం మరియు పరిసరాల నుండి నిన్నటి హైందవ శంఖారావం సభకు ఏడు బస్సులు మరియు అనేక జీవులలో బయలుదేరి 400 మంది వెళ్లడం జరిగిందన్నారు .విజయవాడలో జరిగిన




హైందవ శంఖారావం సభ పెద్ద ఎత్తున విజయవంత మైనదని దాదాపు ఆరు లక్షల మంది పైబడి హిందూ బంధువులు హాజరైనారని హిందూ జాతి ఐక్యతకు ఇది సంకేతం అని అన్నారు. సర్వేజనా సుఖినోభవంతు అంటున్న హిందువులు బాగున్న రోజునే ప్రపంచం బాగుంటుందని అన్నారు.హిందువులు జాగృత మై భారతదేశాన్ని ప్రపంచంలో జగద్గురు స్థానంలో చూడాలని ఆశాభవం వ్యక్తం చేశారు నిన్నటి సభకు విచ్చేసిన చిన్న జీయర్ స్వామి, అచలానంద ఆశ్రమ పీఠాధిపతి విరజానంద స్వామి ,రాధా మనోహర్ దాస్ స్వామి ,శ్రీ సత్యవాణి, కమలానంద భారతి స్వామి . మిగతా పీఠాధి పతులు మరియు విశ్వహిందూ పరిషత్ సభ్యులు గోకరాజు గంగరాజు, రవికుమార్, విష్ణువర్ధన్ రెడ్డి, తదితరులు పాల్గొని దిశా నిర్దేశం చేశారు. పోరుమామిళ్ల కు సంబంధించిన విశ్వహిందూ పరిషత్ సభ్యులు చిన్న జీయర్ స్వామిని. రాధా మనోహర్ దాస్ స్వామి. భారతి సత్యవాణిని. బాలానంద స్వామిని విశ్వహిందూ పరిషత్ పోరుమామిళ్ల విభాగం ఫణి రావు శ్రీనివాసులు రెడ్డి చెన్నయ్య. గురు లక్ష్మీ. శారద .కుమారస్వామి .కలిసి అన్ని ధార్మిక విషయాలపై కూడా చర్చించడం జరిగిందిన్నారు.

## తుది దశకు చేరుకున్న క్రికెట్ మ్యాచ్లు :నేడు ఫైనల్ మ్యాచ్లు

ప్రజా భూమి, జీలుగుమిల్లి

సిబిఆర్ అధ్వర్యంలో క్రికెట్ టోర్నమెంట్లో ఐదో రోజున అత్యంత ఉత్కంఠ భరితంగా సాగుతున్నట్లు క్రికెట్ ఆర్గనైజర్ చెప్పేరు శివ చెప్పారు. నేడు జరిగిన క్రికెట్ మ్యాచ్లలో బుట్టాయిగూడెం ఏజెన్సీ వర్సెస్ కన్నాపురం మ్యాచ్ లో బుట్టాయిగూడెం ఏజెన్సీ గెలుపొందినట్లు చెప్పారు . ఎల్ అండ్ డి పేట మరియు టీ నర్సాపురం మ్యాచ్లలో ఎల్లండి పేట గెలుపొందినట్లు తెలిపారు. విరాట్ కోయిలగూడెం వర్సెస్ ఇసుక పేట మ్యాచ్లలో కోయిలగూడెం గెలుపొందని తెలిపారు. కోయిలగూడెం లోని సీతంపేట వర్సెస్ జీలుగుమిల్లి మ్యాచ్లు జీలుగుమిల్లి గెలుపొంది తెలిపారు. రేపు ఉదయం జరిగే విరాట్ కోయిలగూడెం వర్సెస్ జీలుగుమిల్లి మరియు ఎల్ ఎం డి పేట వర్సెస్ బుట్టాయిగూడెం ఏజెన్సీలు మధ్యన జరుగుతాయని ఆయన తెలిపారు. ఈ రెండు జట్లు నుండి వచ్చిన వాటిలో ఫైనల్ విజేత ఉంటుందని అని చెప్పారు. గత వారం రోజుల నుండి దిలీపు, రవి, వెంకట్ , రాయి శివాజీ ఆధ్వర్యంలో మెగా క్రికెట్ టోర్నమెంట్ జరుగుతున్నాయని చెప్పారు. పోలవరం నియోజకవర్గంలోని సుమారు 58 టీంలు వరకు వచ్చాయని, ఆద్యంతం ఉత్సాహపరితంగా సాగుతున్న అని చెప్పారు. క్రికెట్



క్రీడాకారులు టోర్నమెంటుకు అన్ని విధాలుగా సహకరిస్తున్నారని వారు చెప్పారు. పోలవరం శాసనసభ్యులు బాలరాజు పుట్టినరోజును పురస్కరించుకొని ఈ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ప్రథమ బహుమతిగా లక్ష 11 వేలు 11 వందలురూపాయలు అని చెప్పారు. ద్వితీయ బహుమతిగా 55 వేలు5 వందలు55 రూపాయలు ఇవ్వనున్నట్లు చెప్పారు. ఇవి కాక ప్రత్యేక బహుమతులు కూడా ఇవ్వనున్నట్లు చెప్పారు.

## మండలాన్ని యూనిట్గా తీసుకొని పోలవరం ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీలు ఇవ్వాలి :సిపిఐ డిమాండ్

ప్రజా భూమి కుక్కునూరు

కుక్కునూరు మండలం మొత్తాన్ని యూనిట్గా తీసుకొని ఆర్అండ్ఆర్ ప్యాకేజీ ఇవ్వాలని సిపిఐ కుక్కునూరు మండల సమితి కార్యదర్శి ఎం వెంకటాచారి డిమాండ్ చేశారు స్థానిక పార్టీ కార్యాలయంలో సోమవారం జరిగిన విలేకరుల సమావేశంలో వెంకటాచారి మాట్లాడుతూ ప్రతి ఏట వర్షాకాలంలో సంభవించే ఇటు గోదావరి వరద అటు సబిరి ఉద్రితికి కుక్కునూరు మండల ఏజెన్సీ మొత్తం వరదల్లో అతలాకుతలం అవుతుందని వాపోయారు వరద ముంపుని దృష్టిలో ఉంచుకొని ప్రభుత్వం మండలం మొత్తాన్ని యూనిట్గా తీసుకొని ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ ఇవ్వాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు 2015లో అప్పటి టిడిపి ప్రభుత్వం ఆరు లక్షల పైచిలుక ప్యాకేజీ ప్రకటించిందని కాగా గత జగన్ ప్రభుత్వం పది లక్షల ప్యాకేజీ ఇవ్వాలని నిర్ణయించిందని పేర్కొన్నారు కాంటూర్ లో ముంపులో ఉన్న గ్రామాలకు కేవలం గిరిజనులకు రూ 6.80 లక్షలు గిరిజనేతరులకు రూ 6.36 లక్షలు ఇచ్చి ప్రభుత్వం




చేతులు దులుపు కుందని విమర్శించారు 41 కాంటూర్ లెవెల్ లో మండలం మొత్తం వరదలకు మునుగుతోందని ప్రభుత్వం మిగిలిన అన్ని గ్రామాలకు తక్షణమే ప్యాకేజీ ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరారు కాగా నేటికీ 18 ఏళ్ల నిండిన ప్రతి ఒక్కరికి ప్యాకేజీ వర్తింపచేయాలని నష్టపోయిన ప్రతి నిర్వాసిత కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరారు లేనియెడల పార్టీ ఆధ్వర్యంలో పోరాటం మరింత ఉధృతం చేస్తామని ఆయన హెచ్చరించారు ఈ సమావేశంలో సిపిఐ ఏలూరు జిల్లా సమితి సభ్యులు కొన్నె లక్ష్మయ్య కూరాకుల బాబురావు పాల్గొన్నారు

## శ్రీ రంగనాథ స్వామి ఆలయ అభివృద్ధికి కృషి: ఎమ్మెల్సీ భూమిరెడ్డి రామగోపాల్ రెడ్డి

ప్రజాభూమి, పులివెందుల

పట్టణంలోని పురాణ ప్రసిద్ధి చెందిన శ్రీకృష్ణదేవ రాయల నాటి కాలంలో నిర్మితమైన శ్రీ రంగనాథ స్వామి ఆలయ అభివృద్ధికి ప్రభుత్వపరంగా అన్ని చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్సీ భూమిరెడ్డి రామగోపాల్ రెడ్డి పేర్కొన్నారు. ధనుర్మాసాన్ని పుర స్కరించుకొని సోమవారం ఆలయంలో శ్రీరంగనాథ స్వామిని వారు దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆయన ఆలయ ప్రాంగణంలో మొక్కలు నాటారు. అలాగే ఆలయ పరిసరాలను పరిశీలించి వివరాల ను ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ వెంకటరమణ అని అడిగి తెలుసుకున్నారు. ఆలయంలో నిలిచిపోయిన అభివృద్ధి పనులు, అవసరమైన ఇతర అభివృద్ధి కార్యక్రమాల గురించి ఎమ్మెల్సీరాంగోపాల్ రెడ్డికి ఈవో వివరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ రాంగోపాల్ రెడ్డి మాట్లాడుతూ శ్రీ రంగనాథ స్వామి ఆలయ ఎంతో మహిమాన్వితమైనదని, చిన్నప్పటి నుంచి ఆలయాన్ని చూస్తూనే ఉన్నానని ఆలయ అభివృద్ధికి అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటామన్నారు. ఇక్కడ నిలిచిపోయిన అభివృద్ధి పనులను కొనసాగిస్తామని, నిలిచిపోయిన సదరు అభివృద్ధి కార్యక్రమాలను ఆలయ కార్యవర్గం తమ దృష్టికి తీసుకువచ్చారని తెలిపారు. అనంతరం ముక్కోటి ఏకాదశి ఏర్పాట్లపై ఈవో వెంకటరమణ




తో చర్చించారు. అంతకుమునుపు ఆలయ ప్రధాన అర్చకులు సోమేపల్లి కృష్ణ రాజేష్ శర్మ, గిరిధర శర్మలు వేదమంత్రాలతో పూర్ణకుంభం తో స్వాగతం పలికి ఎమ్మెల్సీ రాంగోపాల్ రెడ్డికి తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట గుప్తా మెడికల్ అధినేత మేడం దినేష్ కుమార్, డాక్టర్ ఆర్ఎస్ఎస్ రీసెర్చ్ ఫౌండేషన్ చైర్మన్ శివశంకర్ ,శ్రీ రంగనాథ ట్రస్ట్ సీఈఓ అల్లం రంగనాయకులు,టిడిపి నాయకులు టైలర్ శివారెడ్డి, నాయకులు పాల్గొన్నారు.

## 10 వ తేదీన శ్రీ రంగనాథ స్వామి ఆలయంలో ముక్కోటి ఏకాదశి పూజలు

ప్రజాభూమి, పులివెందుల

శ్రీ రంగనాథ స్వామి ఆలయంలో ఈనెల 10వ తేదీన ముక్కోటి ఏకాదశి వేడుకలను అత్యంత వైభవంగా నిర్వహించేందుకు ఏర్పాటు చేస్తున్నట్లు ఆలయ చైర్మన్ చింతకుంట సుధీకర్ రెడ్డి తెలిపా రు.పదో తేదీ తెల్లవారుజాము నుంచి స్వామి వారి దర్శనం కొనసాగుతుందని ఆయన పేర్కొన్నారు. శాశ్వత రథోత్సవ ఉభయ దారులు,మహా కుంభాభి షేకం జరిపించిన మేడం వంశీయులు, దినేష్ మెడికల్ స్టోర్స్ అధినేత మేడం దినేష్ కుమార్ ఆధ్వర్యంలో శ్రీ



రంగనాథ స్వామి శ్రీదేవి భూదేవిల కళ్యాణం ఉదయం 10 గంటలకు నిర్వహిస్తారని వెల్లడించారు. అలాగే భక్తుల సహకారంతో మధ్యాహ్నం 12 గంటల నుంచి అన్న తీర్థప్రసాదాల ను ఏర్పాటు చేశామన్నారు. సాయంత్రం గరుడ వాహనంపై స్వామివారు పులివెందుల పురవీధుల లో భక్తులకు సందర్శనమిస్తారని ఆయన పేర్కొన్నా రు . ఈ కార్యక్రమాల్లో పెద్ద సంఖ్యలో భక్తులు హాజరై విజయవంతం చేయాలన్నారు. 13వ తేదీన గోదాదేవి శ్రీ రంగనాథల కళ్యాణం సంక్రాంతి ఉత్స వాలు కూడా ఆలయంలో ఘనంగా నిర్వహించేందు కు తగిన చర్యలు తీసుకున్నామన్నారు. ఈనెల 13వ తేదీన శ్రీ రంగనాథ స్వామి వారి ఆలయంలో శ్రీ గోదా మాత శ్రీరంగనాథ స్వాముల కల్యాణోత్స వం నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ సమా వేశంలో ఈవో వెంకటరమణ పాల్గొన్నారు.

## అన్యాయంగా సస్పెండ్ చేసిన 30 మంది డ్రైవర్లను విధుల్లోకి తీసుకోవాలి

### డి ఎం డౌన్ డౌన్.. అంటూ నినాదాలు- ఆర్టీసిబస్టాండ్ లో అద్దె బస్సు డ్రైవర్ల నిరసన

ప్రజాభూమి పులివెందుల టౌన్

పులివెందుల పట్టణంలోని ఆర్టీసీ డిపో లో సోమవారం ఆర్టీసీ అద్దె బస్సుల డ్రైవర్లు విధులకు హాజరు కాకుండా డి ఎం డౌన్ డౌన్, డి ఎం డౌన్ డౌన్ అంటూ నినాదాలు చేస్తూ నిరసన వ్యక్తం చేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డి ఎం వేధింపులు తాళలేక ఉన్నామని, తమల్ని వేధింపులకు గురి చేస్తున్నారన్నారు. ఆర్టీసీ డ్రైవర్లకు ఒక న్యాయం, అద్దె బస్సు డ్రైవర్లకు ఒక న్యాయం చేస్తున్నారని, ఆర్టీసీ డ్రైవర్లు మూడు తప్పులు చేసిన సస్పెండ్ చేయకుండా క్షమించి వదిలేస్తారని, అదే అద్దె బస్సు డ్రైవర్లు ఒక చిన్న తప్పు చేసిన సస్పెండ్ చేస్తారన్నారు. కోర్టు ఆదేశాల మేరకు 30 ఎంజి లోపు వచ్చిన వారిని సస్పెండ్ చేయకూడదని ఆంక్షలు ఉన్నప్పటికీ, ఈ నియమాలను



పాటించకుండా 18 శాతం రావడంతో 30 మంది డ్రైవర్లను సస్పెండ్ చేశారన్నారు. అలాగే దగ్గు మందు తాగినా కూడా సస్పెండ్ చేయడం దారుణమన్నారు. గత ఎన్నో సంవత్సరాల నుంచి ఆర్టీసీ అద్దె బస్సులో పనిచేస్తున్న ఇలాంటి వేధింపుల డిఎం ను ఎన్నడూ చూడలేదని డిఎం పై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆర్టీసీలో ప్రభుత్వ డ్రైవర్లకు ఏ నియమ నిబంధనలు ఉన్నాయో ఆర్టీసీ అద్దె బస్సు డ్రైవర్లకు కూడా ఆ నియమ నిబంధనలు వర్తింపచేయాలని, పులివెందుల ఆర్టీసీ అద్దె బస్సు డ్రైవర్లు డిమాండ్ చేశారు. అనుభవం లేని డ్రైవర్ల ద్వారా ప్రమాదాలు జరుగుతున్నాయి అన్నారు. ప్రయాణికులను సురక్షితంగా గమ్యస్థానాలు చేర్చే తమను అన్యాయంగా సస్పెండ్ చేస్తే తమతోపాటు తమ కుటుంబాలు వీధిన పడతాయని, తమకు కూడా ఆర్టీసీ డ్రైవర్ల మాదిరే నియమ నిబంధనలు కల్పించాలని వారు అధికారులను కోరారు.

## మధ్యాహ్నం భోజనాన్ని పరిశీలించిన ఎస్ఎఫ్ఐ నాయకులు.

ప్రజా భూమి, లేపాక్షి



మండల కేంద్రమైన లేపాక్షిలో ప్రభుత్వ జూనియర్ కళాశాలలో అమలు అవుతున్న మధ్యాహ్న భోజనాన్ని సోమవారం ఎస్ఎఫ్ఐ నాయకులు పరిశీలించారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శి నందీష్ మాట్లాడుతూ, ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మధ్యాహ్న భోజనాన్ని అమలు చేసేందుకు ఎస్ఎఫ్ఐ విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో పలు దఫాలుగా ఉద్యమాలు నిర్వహించడం జరిగిందన్నారు. ఆ కారణంగానే మధ్యాహ్నం భోజనాన్ని ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయడం జరిగిందన్నారు. విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనాలను నాణ్యంగా వడ్డించాలని వారు మధ్యాహ్నం భోజన ఏజెన్సీ నిర్వాహకులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు నరేంద్ర ,అనిల్ పాల్గొన్నారు.

## ఉపాధ్యాయుడికి ఆర్థిక సాయం

ప్రజాభూమి ,లేపాక్షి



మండల పరిధిలోని ఓబులాపురం గ్రామ పాఠశాలలో ఉపాధ్యాయుడిగా పనిచేస్తున్న ముస్తఫాకు బిజెపి మండల అధ్యక్షులు నరసింహమూర్తి 10 వేల రూపాయల ఆర్థిక సహకారం అందించారు. ముస్తఫా గత పది సంవత్సరాలుగా క్యాన్సర్ వ్యాధితో బాధపడుతున్నారు. ఈ విషయాన్ని తెలుసుకున్న మండల బిజెపి అధ్యక్షులు నరసింహమూర్తి సోమవారం పాఠశాలకు వెళ్లి ఆసుపత్రి ఖర్చులకు పదివేల రూపాయలను అందజేశారు. అందుకు ఉపాధ్యాయులు నరసింహమూర్తికి కృతజ్ఞతలు తెలిపారు.

## ఎస్సీ కుల గణనలో బేడ బుడగ జంగా లను కలపాలని వినతి

ప్రజా భూమి, లేపాక్షి



ప్రస్తుతం జరుగుతున్న ఎస్సీ కుల గణనలో బేడ బుడగ జంగాలను కలపాలని లేపాక్షి మండల బేడ బుడగ జంగాల సంఘం నాయకులు తాసిల్దార్ సౌజన్య లక్ష్మికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, రాజ్యాంగంలో ఎస్సీ కులంలో ఉన్న 59 కులాలలో బేడ బుడగ జంగం కూడా ఉండేదన్నారు. 1956 లో ప్రత్యేక ఆంధ్ర రాష్ట్రం ఏర్పడ్డ తర్వాత 1976 లో ఎస్సీ సవరణ చట్టం అమెండ్మెంట్ యాక్ట్ 108 ప్రకారం రాష్ట్రవ్యాప్తంగా బుడుగజంగాలకు సబ్ కలెక్టర్, ఆర్డీవో పరిధిలో ఎస్సీ కుల ధ్రువీ కరణ పత్రాన్ని ఇవ్వడం జరిగిందన్నారు. 2008వ సంవత్సరం వరకు ఎస్సీ వర్గీకరణ కిందనే బేడ బుడగ జంగాలకు సర్టిఫికెట్లను మంజూరు చేయడం జరిగిందన్నారు. ఈ నేపథ్యంలో బేడ బుడగ జంగాలకు సంబంధించిన ఎస్సీ కుల ధ్రువీకరణ పత్రాలు దుర్వినియోగమైందన్న నెపంతో 17 -7 -2008 సంవత్సరంలో 144 జీవోను ప్రభుత్వం తీసుకువచ్చి బేడ బుడగ జంగాలకు ఎస్సీ సర్టిఫికెట్లను ఇవ్వడం ఆపివేయడం జరిగింది అన్నారు. అనంతరం నారా చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో 13- 11- 2017లో జీవో నంబర్ 96 ను తీసుకొని బుడగ జంగాలపై జేసి శర్మ కమిషన్ను వేయడం జరిగిందన్నారు. జె సి వర్మ కమిషన్ సభ్యులు రాష్ట్రవ్యాప్తంగా బుడగజంగాలపై పూర్తి విచారణ జరిపి బుడగజంగాలకు ఎస్సీ సర్టిఫికెట్లు ఇవ్వవచ్చునని ప్రభుత్వానికి నివేదిక పంపిందన్నారు. అయితే ఇంతవరకు రాష్ట్ర ప్రభుత్వం ఆ నివేదికను కేంద్ర ప్రభుత్వానికి పంపి ప్రత్యేక జీవోలు తీసుకురావాల్సిన అవసరం ఎంతైనా ఉందని బుడగజంగాలు పేర్కొన్నారు. తాము ఇంతవరకు ఓసీలకుండే సర్టిఫికెట్ అని పొందుతున్నామని ఆందోళన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం బుడగ జంగాలపై ప్రత్యేక దృష్టి సారించి ఎస్సీ కుల గణనలో బుడగజంగాలను చేర్చాలని పేర్కొన్నారు.

## స్కేటింగ్ లో హిందూపురం విద్యార్థుల ప్రతిభ

ప్రజాభూమి, హిందూపురం టౌన్




స్కేటింగ్ స్పోర్ట్స్ అసోసియేషన్, యూత్ రోలర్ స్కేటింగ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఇటీవల హైదరాబాద్ గచ్చిబౌలి స్టేడియం లో జరిగిన స్కేటింగ్ పోటీల్లో హిందూపురం విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబరిచినట్లు శిక్షకులు హేమంత్ కుమార్ తెలిపారు. ఈ పోటీలకు హిందూపురం పట్టణంలోని టీచర్స్ కాలనీ లో స్కేటింగ్ శిక్షణ పొందిన విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబరిచి ప్రశంసా పత్రాలు, ట్రోఫీ కైవసం చేసుకున్నారన్నారు. ఈ పోటీల్లో పట్టణానికి చెందిన పీ.ఎం.వర్షిక ప్రథమ స్థానంలో నిలువగా పీ.ఎం.జస్విక్, ఎం.జి.దక్షేష్ ప్రతిభ కనబరచారన్నారు. ద్వితీయ స్థానంలో పి.పర్ణిక, ఎస్. పర్వేస్ నిలిచినట్లు తెలిపారు. ఈ సందర్భంగా శిక్షకులు హేమంత్ కుమార్ మాట్లాడుతూ, పాఠశాల ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు పిల్లలను స్కేటింగ్ లో ప్రోత్సహిస్తే మన రాష్ట్రానికి, హిందూపురానికి మరెన్నో కీర్తి ప్రతిష్టలు తీసుకు వస్తారని తెలిపారు. పట్టణానికి చెందిన విద్యార్థులు తొలిసారిగా స్కేటింగ్ లో ఉత్తమ ప్రతిభ కనబరచడం పట్ల స్థానిక క్రీడాభిమానులు వారిని అభినందించారు.

## ప్రజల సంపూర్ణ ఆరోగ్యమే ప్రభుత్వ లక్ష్యం

### -16 మంది బాధితులకు రూ. 19 లక్షలు సీఎం సహాయ నిధి అందజేత

ప్రజాభూమి, హిందూపురం టౌన్



ప్రజలందరూ సంపూర్ణ ఆరోగ్యంతో ఉండాలన్న లక్ష్యంతోనే కూటమి ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ సమన్వయకర్త పావులూరి శ్రీనివాసరావు పేర్కొన్నారు. హిందూపురం నియోజకవర్గం లోని వివిధ మండలాలకు చెందిన అనారోగ్యంతో బాధపడుతున్న 16 మంది బాధితులకు మెరుగైన చికిత్సల కోసం రూ. 19 లక్షల ముఖ్యమంత్రి సహాయ నిధి ఆర్థిక సహాయాన్ని సోమవారం ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ నివాసంలో అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఆపదలో ఉన్నవారికి సీఎం సహాయనిధి అండగా ఉంటుందన్నారు. ముఖ్యమంత్రి సహాయ నిధి బాధితులకు ఓ వరమన్నారు. కూటమి ప్రభుత్వం పేదల ప్రభుత్వమని, రాష్ట్రంలోని పేద వర్గాలకు కూటమి ప్రభుత్వం అండగా ఉంటుందన్నారు. పేదలు అనారోగ్యంతో ఆసుపత్రిలో చేరి ఆర్థికంగా చితికి పోతున్నారని, ఇలాంటి వారికి అండగా నిలిచేందుకు కూటమి ప్రభుత్వం ముఖ్యమంత్రి సహాయ నిధి కింద ఆర్థిక సహకారం అందిస్తూ ఆదుకోవడం జరుగుతుందన్నారు. బాధితులు ఈ నిధులతో మెరుగైన వైద్య చికిత్సలు చేయించుకోవాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ పట్టణ అధ్యక్షుడు డిఈ రమేష్ కుమార్, నాయకులు అశ్వర్థ నారాయణరెడ్డి, అమర్నాథ్, మాజీ సర్పంచ్ హెచ్.ఎన్. రాము, సర్పంచ్ మంజునాథ్, భాస్కర్, చెన్నమ్మ తదితరులు పాల్గొన్నారు.

## అద్దె భవనాల్లో అంగన్వాడీ కేంద్రాలు..!!-సొంత భువనాలు లేక ఇబ్బందులు

### -330 అంగన్వాడీలకు 98 సొంత భవనాలు
### -6 నెలలుగా అద్దె చెల్లించని ప్రభుత్వం

ప్రజాభూమి, హిందూపురంటౌన్





అంగన్వాడీ కేంద్రాలంటే చిన్నపిల్లలకు విద్య నేర్పించే అమ్మబడి లాంటిది. ఇక్కడ పిల్లలకు మొదటగా చదువుకన్నా ఆటపాటలతో వారిని కేంద్రాలకు రప్పించే విధంగా అంగన్వాడీ టీచర్లు వారిని మెప్పించి రప్పించే విధంగా విద్యాభోధన కొనసాగుతూ ఉంటుంది. ప్రభుత్వం వీరికి పౌష్టికాహారం పాటు కోడి గుడ్లు, గర్భిణులకు వైద్య పరీక్షలు, నమోదు, వారికి ప్రతిరోజూ పౌష్టికాహారం అందిస్తూ ఉండేవి అంగన్వాడీ కేంద్రాలు. అమ్మ లాంటి అంగన్వాడీ కేంద్రాలకు పూర్తి స్థాయిలో సొంత భవనాలు లేక అద్దె భవనాలకు ప్రభుత్వం సకాలంలో అద్దెలు చెల్లించడం లేదు.

ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా 5126 అంగన్ వాడి కేంద్రాలు ఉన్నాయి. అనంతపురం జిల్లా వ్యాప్తంగా 11 ప్రాజెక్టుల పరిధిలో 30 మండలాల్లో 2301, శ్రీ సత్య సాయి జిల్లా వ్యాప్తంగా 12 ప్రాజెక్టుల పరధిలో 33 మండలాల్లో మెయిన్ సెంటర్లు 2198, మినీ సెంటర్లు 627 మొత్తం 2825 అంగన్వాడీ కేంద్రాలు ఉన్నాయి. ఇక హిందూపురం ఐసిడిఎస్ ప్రాజెక్టు పరిధిలో మెయిన్ సెంటర్ 264, మిని సెంటర్ 36 మొత్తం 330 అంగన్వాడీ కేంద్రాలు ఉన్నాయి. సొంత భవనాలు ఉండేవి 98, అద్దె 184, అద్దె లేకుండా 48 ఉన్నాయి. ఒక్క హిందూపురం ప్రాజెక్టు పరిధిలోనే కాకుండా ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా 50 శాతానికి పైగా అంగవ్వాడీ కేంద్రాలకు సొంత భవనాలు లేవు. ప్రభుత్వం దీనిపై నిర్లక్ష్యంగా వ్యవహరించినప్పటికీ ఓ స్వచ్ఛంద సంస్థ ప్రత్యేక చొరవ తీసుకుని మడకశిరా, ధర్మవరం, కళ్యాణదుర్గం, శెట్టూరు, పెనుకొండ తదితర ప్రాంతాలలో భవనాలను నిర్మాణం చేసి అప్పగించారు. అద్దె భవనాల్లో నడుస్తున్న అంగన్వాడీ కేంద్రాలకు ప్రభుత్వం ఆరు నెలలుగా అద్దెలను చెల్లించలేదు. ఉమ్మడి జిల్లాలో అంగన్వాడీ కేంద్రాలకు చాలా ప్రాంతాలలో సొంత భవనాలు పూర్తిగా లేవు. చాలా చోట్ల అద్దె భవనాల్లో చాలీచాలని వసతులు నడుమ కొనసాగుతున్నాయి. అద్దె భవనాలకు కూడా బాడుగలు సక్రమంగా చెల్లించకుండా ఉండటంతో యజమానులు భవనాలు ఖాళీ చేయాలంటూ చెప్పడంతో దిక్కుతోచని పరిస్థితుల్లో ఇబ్బందులు పడుతున్నారు. జిల్లా మొత్తం మీద అంగన్వాడీల పరిస్థితి దయనీయంగా ఉంది. అంగన్వాడీలకు రావాల్సిన వేతనాలు సక్రమంగా అందకపోవడం, వంట చేసేలా నిర్వహణ రావాల్సిన బిల్లులు కూడా అందకపోవడంతో అప్పులు చేసి ఎంతకాలం తాము మధ్యాహ్నం భోజనం ఏర్పాటు చేయాలంటూ చాలామంది ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అంగన్వాడీ కేంద్రాల్లో విద్యుత్తు, తాగునీరు, మరుగుదొడ్లు వంటి ఖచ్చితంగా ఉండాలంటూ ఆదేశాలు జారీ చేస్తున్నారు. చిన్న భవనాలకు ఇలాంటి పరిస్థితులన్నీ ఉండడం చాలా అరుదు. చాలాచోట్ల ఉన్నత పాఠశాలలో అంగన్వాడీ కేంద్రాలు నిర్వహిస్తున్నారు. మరికొన్ని గ్రామాల్లో అయితే పంచాయతీ కార్యాలయాల్లోని వారు చూపించిన స్థలంలో వారి ఆధీనంలో అంగన్వాడీ కేంద్రాలు నిర్వహించాల్సిన పరిస్థితి నెలకొంది. కొన్ని కేంద్రాలలో ఇరుకు గదులలో ఉన్నారు. మరి కొన్ని చోట్ల అయితే శిధిలావస్థలో ఉన్న భవనాలలో అంగన్వాడీ కేంద్రాలు నిర్వహిస్తున్నారు. అక్కడ ఎప్పుడు ఎటువంటి ప్రమాదం ముంచుకొస్తుందో భయం భయంగా వారు విద్యాబోధన సాగించాల్సిన పరిస్థితి నెలకొంది. గత ప్రభుత్వంలో నాడు-నేడు కింద కొన్ని గ్రామాలతో పాటు పట్టణాల్లో అంగన్వాడీ కేంద్రాలను భవనాలను నిర్మించారు. అవి కూడా చాలా చోట్ల సకాలంలో బిల్లులు అందకపోవడంతో నిర్మాణ పనులు ఆగిపోయాయి. కూటమి ప్రభుత్వం ఏర్పడి 5 నెలలు గడిచిన కూడా ఇప్పటి వరకు అంగనవాడీ కేంద్రాలకు భవన నిర్మాణాల కోసం బడ్జెట్ కేటాయించక పోవడం శోచనీయం. ఇప్పటికైనా ప్రజా ప్రతినిధులు, సంబంధిత అధికారులు స్పందించి జిల్లా వ్యాప్తంగా సొంత అంగన్వాడీ భవన నిర్మాణాలను కేంద్రాలను ఏర్పాటు చేయాలని గర్భిణులు, విద్యార్థుల తల్లిదండ్రులు, అంగన్వాడీలు కోరుతున్నారు.

### సొంత భవనాలను ఏర్పాటు చేయాలి- శ్రీదేవి జిల్లా కార్యదర్శి, అంగనవాడీ యూనియన్ మడకశిర



ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా జిల్లాలో అద్దె భవనాల్లో అంగన్వాడీ కేంద్రాలు ఎక్కువగా ఉన్నాయి. ప్రభుత్వాలు మారినా అంగనవాడీ కార్యకర్తలు కష్టాలు మారడం లేదు. కొన్ని కేంద్రాలలో మౌలిక వసతులు లేక విద్యార్థులు, గర్భిణులు, బాలింతలు ఇబ్బందులు పడుతున్నారు. ప్రభుత్వం స్పందించి అంగన్వాడీ కేంద్రాలకు సొంత భవనాలు నిర్మించాలి.

### ప్రభుత్వ భవనాల్లోనే ఉండాలి-లావణ్య అంగన్వాడీ టీచర్ ఐసిడిఎస్ ప్రాజెక్టు హిందూపురం



జిల్లా వ్యాప్తంగా అంగన్వాడీ కేంద్రాలు ప్రభుత్వ భవనాలలో ఉండాలి. అందుకోసం ప్రత్యేక బడ్జెట్ కేటాయించి దశల వారిగా పూర్తి చేసి అంగన్వాడీలపై అద్దె భారాలకు స్వస్తి చెప్పాలి. గత ప్రభుత్వంలో అంగనవాడీ భవనాలకు పని చేసిన కాంట్రాక్టర్లకు బిల్లులు చెల్లించాలి. పెండింగ్ లో ఉన్న బిల్లులు కూడా వెంటనే చెల్లించాలి.

## అన్ని ప్రాంతాల చెరువులకు నీరు అందాల్సిందే-పీఏబీఆర్ కుడికాలువకు నీటి వేగం తగ్గింది

### -ధర్మవరం ప్రాంతానికే నీరు అందకపోతే.. రాప్తాడుకు ఎలా అందుతుంది
### -అధికారులకు ఎమ్మెల్యే పరిటాల సునీత సూచన

ప్రజాభూమి, రాప్తాడు :



పీఏబీఆర్ కుడికాలువ కింద నిర్దేశించిన అన్ని చెరువులకు నీరు అందాల్సిందేనని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత అధికారులను ఆదేశించారు. సోమవారం మండల పరిధిలోని గొల్లపల్లి దగ్గర ఉన్న పీఏ బిఆర్ కుడి కాలువను స్థానిక తెదేపా నాయకులతో కలిసి ఎమ్మెల్యే సునీత పరిశీలించారు. ప్రస్తుతం ధర్మవరం నియోజక వర్గంలో చివరి చెరువు నుంచి నీరు అందిస్తున్న నేపథ్యంలో నీటి వేగం తగ్గిందని పలువురు రైతులు ఎమ్మెల్యే పరిటాల సునీత దృష్టికి తీసుకొచ్చారు ఈ నేపథ్యంలో అధికారులతో ఆమె మాట్లాడారు. ఈ ఏడాది సంవృద్ధిగా నీరు ఉన్న నేపథ్యంలో అన్ని చెరువులకు నీరు అందాల్సిందేనని ఆమె స్పష్టం చేశారు. ఇప్పటికే రాప్తాడు, ధర్మవరం నియోజకవర్గాలలోని నిర్దేశిత చెరువులు అన్నింటికీ నీరు అందించాలని తీసుకున్న విషయం గురించి ప్రస్తావించారు. ప్రస్తుతం ధర్మవరం నియోజక వర్గంలోని తాడిమర్రి మండలంలోని చివరి చెరువు నుంచి నీరు అందిస్తున్నారని.. అయితే నీటి వేగం తగ్గడంపై ఆమె ఆరా తీశారు. ప్రస్తుతం ధర్మవరం నియోజకవర్గంలోని చెరువులకు వెళ్లే నీటి ప్రవాహం తగ్గితే ఇంక రాప్తాడు నియోజకవర్గంలో నిర్దేశిత చెరువులన్నిటికి నీరు ఎలా అందిస్తారని గుర్తు చేశారు. ఎందుకు నీటి ప్రవాహం తగ్గిం దని.. కేటాయింపులు ఉన్నా కూడా ఎందుకు ఇలాంటి పరిస్థితి ఏర్పడిందని ఆమె అధికారులతో చర్చించారు. అనుకున్న ప్రకారం అన్ని చెరువులకు మీరు అందించా ల్సిందేనని ఎమ్మెల్యే సునీత స్పష్టం చేశారు. ఈ కార్యక్ర మంలో తెదేపా మండల ఇన్చార్జ్ ధర్మవరపు మురళి మండల కన్వీనర్ పంపు కొండప్ప తెదేపా నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## హిందూపురం నియోజకవర్గం ఓటర్ల జాబితా విడుదల -నియోజకవర్గంలో 2,50,393 మంది ఓటర్లు

ప్రజాభూమి, హిందూపురం టౌన్



కేంద్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు స్పెషల్ సమ్మరీ రివిజన్ లో భాగంగా సోమవారం హిందూపురం అసెంబ్లీ నియోజకవర్గం ఓటర్ల జాబితాను తహసిల్దార్ వెంకటేష్ ఆధ్వర్యంలో విడుదల చేశారు. జాయింట్ కలెక్టర్ అభిషేక్ కుమార్ ఆదేశాల మేరకు తుది ఓటర్ల జాబితాను విడుదల చేసినట్లు తహసిల్దార్ తెలిపారు. హిందూపురం అసెంబ్లీ నియోజకవర్గ వ్యాప్తంగా 2,50,393 మంది ఓటర్లు ఉండగా అందులో పురుషులు 1,25,161, మహిళలు 1,25,213 మంది ఉండగా 19 మంది ట్రాన్స్ జెండర్లు ఉన్నట్లు తెలిపారు. పురుషుల కంటే 52 మంది మహిళా ఓటర్లే నియోజకవర్గంలో అధికంగా ఉన్నట్లు తెలిపారు. అదేవిధంగా హిందూపురం పట్టణ పరిధిలో 1,30,036 మంది ఓటర్లు ఉండగా అందులో పురుషులు 64,877, మహిళలు 65,147, ట్రాన్స్ జెండర్లు 14 మంది ఉన్నారన్నారు. అలాగే హిందూపురం రూరల్ మండలంలో మొత్తం 42,550 మంది ఓటర్లు ఉండగా పురుషులు 21,303 మంది, మహిళలు 21,245 మంది, ఇద్దరు ట్రాన్స్ జెండర్లు ఉండగా లేపాక్షి మండలంలో మొత్తం 35,863 మంది ఓటర్లు ఉండగా పురుషులు 18023 మంది, మహిళలు 21245 మంది, ఒక ట్రాన్స్ జెండర్ ఉన్నట్లు తెలిపారు. దీనికి తోడు చిలవంతో ్వా ం మండలంలో మొత్తం 41, 944 మంది ఓటర్లు ఉండగా పురుషులు 20,958 మంది, మహిళలు 20,984 మంది ఉండగా ఇద్దరు ఉన్నట్లు తహసిల్దార్ వివరించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసిల్దారు మైనుద్దీన్ తో పాటు రెవెన్యూ కార్యాలయ ఉద్యోగులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో విద్యార్థికి గాయాలు

ప్రజా భూమి, లేపాక్షి

మండల పరిధిలో చోళ సముద్రం ఉన్నత పాఠశాల జాతీయ రహదారిపై ప్రమాదవశాత్తు జరిగిన సంఘటనలో లోకేష్ అనే విద్యార్థికి గాయాలైనట్లు సహచర విద్యార్థులు తెలిపారు. పాఠశాల వదిలిన సమయంలో 8వ తరగతి చదువుతున్న లోకేష్ అనే విద్యార్థి ఉన్నఫలంగా రహదారి పైకి రావడంతో అటుగా వస్తున్న ద్విచక్రవాహనము విద్యార్థిని ఢీకొంది. దీంతో విద్యార్థి లోకేష్ తీవ్ర గాయాలయ్యాయి. వెంటనే హైవే అంబులెన్స్ వాహనంలో గాయపడ్డ విద్యార్థి లోకేష్ ను హిందూపురం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.



## మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించిన ఎస్ఎఫ్ఐ నాయకులు

ప్రజాభూమి, హిందూపురం టౌన్



ఎస్ఎఫ్ఐ విద్యార్థి సంఘం పోరాట ఫలితంగా ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో మధ్యాహ్న భోజన పథకాన్ని రాష్ట్ర ప్రభుత్వం ప్రారంభించిందని ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు బాబావలి పేర్కొన్నారు. సోమవారం పట్టణంలోని ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో అమలవుతున్న మధ్యాహ్న భోజన పథకాన్ని ఎస్ఎఫ్ఐ నాయకులు పరిశీలించారు. ఈ సందర్భంగా బాబావలి మాట్లాడుతూ, ఎస్ఎఫ్ఐ విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో మధ్యాహ్నం భోజనాన్ని ప్రారంభించాలని దశల వారీగా పోరాటాలు నిర్వహించడం జరిగిందన్నారు. ఇందుకు రాష్ట్ర ప్రభుత్వం స్పందించి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మధ్యాహ్న భోజన పథకాన్ని ప్రారంభించడం హర్షణీయమన్నారు. విద్యార్థులకు మెనూ ప్రకారం నాణ్యమైన భోజనాన్ని అందించాలని, అదేవిధంగా ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలోనే భోజనాన్ని వండే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. రాబోవు రోజుల్లో కూడా ఇదేవిధంగా విద్యార్థుల సమస్యల పరిష్కారానికి రాష్ట్ర ప్రభుత్వం స్పందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆఫ్రిద్, భగత్, ఇంతియాజ్, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

Printed and Published and owned by A.RAMAMOHANREDDY, Printed at Mohaneeswar Publications, D.No.30-251,WARDNO.4,BUDDAYAPALLY VILLAGE, CHINNACHOWK, YSRDISTRICT-516002, ANDHRAPRADESH.and Published from D.No.30-251,WARDNO.4,BUDDAYAPALLY VILLAGE, CHINNACHOWK, YSRDISTRICT-516002, ANDHRAPRADESH Editor :A.RAMAMOHANREDDY,CELL: 9502116677